# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 29, జనవరి, 2023 | 16 పేజీలు


## వరంగల్ హెల్త్ సిటీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి హరీష్‌రావు



8లో..

### అప్రకటిత విద్యుత్ కోతలతో

# అన్నదాతల గగ్గోలు



2 లో..

- ప్రచారానికే పరిమితం అవుతున్న 24 గంటల ఉచిత కరెంటు
- కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడే పోతుందో తెలియని పరిస్థితి
- ఎండుతున్న పత్తి, మిర్చి పంటలు

**నర్సంపేట, ప్రభాతవార్త**

ట్రాన్స్‌కో అధికారులు చేపడుతున్న అప్రకటిత కరెంటు కోతల వలన డివిజన్‌లోని రైతాంగం గత వారం రోజుల నుంచి దిగాలు చెందుతున్నారు. ప్రస్తుతం మిర్చి, మొక్కజొన్న, పసుపు, ఇతర పంటలకు వ్యవసాయ బావుల నుంచి సాగు నీరు అందించాల్సి ఉంటుంది. ఇన్ని రోజులు 24గంటల త్రీఫేజ్ కరెంటు సరఫరా అయ్యేది ఎలాంటి సమాచారం లేకుండా గత వారం పది రోజుల నుంచి కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడే పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు వ్యవసాయ పంటలకు నీరు పెట్టాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### ఓరుగల్లులో

# వీరయ్య సందడి



2 లో..

**జనసంద్రంగా మారిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్**

**వరంగల్ కల్చరల్, ప్రభాతవార్త :**
ఓరుగల్లులో వాల్తేరు వీరయ్య సక్సెస్‌ మీట్ "వీరయ్య వీర విహారం" పేరుతో ఘనంగా జరిగింది. నగరంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్‌లో శనివారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమానికి అభిమానులు పోటేత్తారు. మైదానం జన సంద్రంగా మారింది. ఈ కార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మెగాస్టార్ చిరంజీవి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ప్రభుత్వ విపక్ష దాస్యం వినయ్ భాస్కర్, హీరో రాంచరణ్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, నన్నపనేని నరేందర్, శంకర్‌నాయక్, వరంగల్ మహా నగర మేయర్ గుండు సుధారాణి తదితర ప్రముఖులతో కలిసి అతిథిగా హాజరయ్యారు.

### పలు అభివృద్ధి పథకాలపై

# జిల్లా కలెక్టర్ సమీక్ష



16లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలపై జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలు, జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని రెడ్ చిల్లిసాగు చేస్తున్న రైతులకు ఇబ్బందులు లేకుండా సాగుచేసిన మిర్చిని కొనుగోలు చేయుటకు

# వెంచర్ల మాయాజాలం

- ప్రభుత్వ ఆదాయానికి, నిబంధనలకు తూట్లు
- ఎకరాల్లో వ్యవసాయ భూములు కొనుగోలు
- గజాల్లో డబ్బుల లెక్కింపు, కుంటల్లో రిజిస్ట్రేషన్లు
- అడ్డగోలుగా కుంటల పేరుతో ప్లాట్ల వ్యాపారం
- లావణి పట్టా భూముల్లో ప్రవేట్ నిర్మాణాలు
- ప్రభుత్వ భూములకు సైతం పట్టాలు, పట్టించుకోని అధికారులు



2 లో..

**నెల్లికుదురు, ప్రభాతవార్త**

వ్యవసాయ భూములను వెంచర్లుగా మారుస్తూ, దర్జాగా ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ రియల్టర్లుగా చలమణి ఆవుతూ, మూడు పువ్వులు ఆరు కాయలుగా మండలంలోని కొందరు ప్రబుద్దులు అనుకున్నదే తడవుగా వ్యవసాయ భూములా,ప్రభుత్వ భూములా, లావణి పట్టా భూములా అనేది ఏమి చూడ కుండా, ఇటు ప్రభుత్వాన్ని, అటు అధికారులను మోసం చేస్తూ లక్షల్లో రూపాయలను లక్షనంగా రెండు చేతులతో సంపాదిస్తున్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతలతో అన్నదాతల గగ్గోలు





(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు 24గంటల కరెంటు అందిస్తున్న ఘనత మన రాష్ట్రానిదే అని చెప్పుకోవడం మంత్రులు, ఎమ్మెల్యేలు, క్రింది స్థాయి ప్రజాప్రతినిధులు రైతులకు ఉచిత కరెంటు అందిస్తున్నామని ఊక దంపుడు ముచ్చట్లు చెబుతున్నారే తప్పా పది రోజుల నుంచి కరెంటు తిప్పలు చెబితే మాత్రం ఎవరికి పట్టడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా చేసిందని చెప్పడమేమో కాని ప్రభుత్వ విధానాలు, చీడ పీడలు, నకిలీ విత్తనాలు, అప్రకటిత కరెంటు కోతలతో వ్యవసాయం గుదిబండగా మారుతుందన్న అంశాన్ని మాత్రం ఎవరు గమనించకపోవడం గమనార్హం. గత సంవత్సరంతో పాటు ఈ సంవత్సరం కూడా పత్తి, మిర్చి పంటలు వైరస్‌తో నాశనం అయ్యాయి. ఉన్న కొద్ది పాటి పంటలను రక్షించుకోవాలని రైతులు తాపత్రయ పడుతుంటే వారి గోస ఎవరికి కానరావడం లేదు. పంట చేల్లకు నీళ్ల పెట్టాలంటే ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు త్రీఫేజ్ కరెంటు కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. గంట గంటకు కరెంటు కట్ కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంటు విషయమై సంబందిత ట్రాన్స్‌కో అధికారులను అడిగితే పై అధికారుల ఆదేశం మేరకు అంటూ సమాదానం చెబుతున్నారని తమకు మెసేజ్ వస్తేనే త్రీఫేజ్ కరెంటు ఇస్తామని చెప్పడంతో రైతులకు ఏమి అర్ధం కావడం లేదు. ఏఇని అడిగితే ఏడి, ఏడిని అడిగితే డిఇ పేరు చెప్పి దాట వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. పొద్దంత కట్ చేసి రాత్రి వేళల్లో త్రీఫేజ్ కరెంటు సరఫరా చేస్తున్నారని పలువురు రైతులు తెలిపారు. ఒక పక్క పంటలు దెబ్బతిని పెట్టిన పెట్టుబడులు వస్తాయో రావో అని దయనీయ స్థితిలో ఉంటే ఇప్పుడు కరెంటు కోతలతో నానా అవస్థలు పడుతున్నారన్నారు. రైతుల ఇప్పటికైనా అదికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైతులకు ఫ్రీ కరెంటును పొద్దంతా సరఫరా చేయాలని కోరుతున్నారు.

# వెంచర్ల 'మాయాజాలం'

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ నిబంధనల మేరకు 1) వ్యవసాయ భూములను వెంచర్లుగా చేసి కొనుగోలు దారులకు విక్రయించాలంటే సదరు వ్యవసాయ భూమికి నాలా పన్ను చెల్లించి నాన్ అగ్రికల్చరల్ లాండ్‌గా మార్చుకోవాలి.ఈ క్రమంలో ప్రభుత్వానికి పన్ను రూపేనా ఆదాయం సమరుకూరుతుంది. 2) సదరు వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చాలంటే గ్రామపంచాయతీ పర్మీషన్ ఉండాలి, లేఅవుట్ చేపట్టాలి, అన్ని అనుమతులు తీసుకోవాలంటే ప్రభుత్వ ఖజానాకు,గ్రామ ప్రంచాయతీకి పన్ను చాలన్ రూపంలో డబ్బులు చెల్లించాలి, దీనితో గ్రామపంచాయతీకి ఆదాయం సమకూరుతుంది. 3) ఇంటి స్థలాన్ని సదరు వెంచర్లో వినియోగదారునికి విక్రయించాలంటే గజాల్లో కొలతలు ఉండాలి, దీనితో జిల్లా కేంద్రంలోని సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సదురు భూకి ఉన్నటువంటి ప్రభుత్వ లెక్కల ప్రకారం చాలన్‌ను చెల్లించాలి,దీనితో ప్రభుత్వాని ఆదాయం సమకూరుతుంది.కానీ అందుకు విరుద్దంగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులన్నింటిని ఎగ్గోడుతూ వెంచర్లలో విక్రయించే ప్లాట్లను గజాల్లో చూపించకుండా, విక్రయ దారుడు కుంటల్లో కొనుగోలు చేస్తున్నట్లు, అది వ్యవసాయ భూమియే ఐనట్లు అధికాలకులకు చూపిస్తూ అధికారులను బొల్తా కొట్టిస్తూ, ప్రభుత్వానికి రావాల్సిన అన్ని పన్నులకు ఎగనామం పెడ్తూ దర్జాగా భూ దళారులను రెండు చేతుల దొచుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా ఇదే భూములకు రైతు భందు కూడ ఎత్తుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, దళారారులు మాత్రం దర్జాగా దండుకుంటున్నారు. కనీసం అధికారులు ఐనా అది వ్యవసాయ భూమియేనా....! వ్యవసాయేతర భూమా..! అని కనీసం పరిశీలన లేకుండా అధికారులు రిజిస్ట్రేషన్లు చేస్తుండంతో అధికారులా పనితీరును ప్రజలు విమర్శిస్తున్నారు.

ఇండ్ల మద్యలో ఉన్నటువంటి భూములను సైతం వ్యవసాయ భూములుగా ఏలా రిజిస్ట్రేషన్లు చేస్తారని, ఇండ్ల ప్లాట్లకు రైతు బంధు ఏలా ఇస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు...? ఇది ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం కాద అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పర్మీషన్లు లేని వెంచర్లలో గజాల్లో ప్లాట్లుకు డబ్బులు తీసుకుని కుంటల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో తాము ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ప్లాట్లను కొనుగోలు చేసుకున్న వినియోగదారులు అందోళన చెందుతున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి లేఅవుట్లు (ప్రభుత్వ అనుమతి) ఉన్న వాటిని మాత్రమే జిల్లా కేంద్ర సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయంలో గజాల్లో రిజిస్ట్రేషన్ చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని, నఖిలి వెంచర్లు చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

### ప్రభుత్వ భూములను రక్షించడంలో రెవిన్యు అధికారులు విఫలం : సిపిఎంమండల నాయకులు ఇసంపెల్లి సైదులు



ప్రభుత్వ భూములను రక్షించడంలో రెవిన్యు అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. పైసలిస్తే ప్రభుత్వ భూములను ప్రవేట్ వ్యక్తులకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. కాని 1కుంట భూమిలో నిరుపేద కుటుంబం గుడిసె వేసుకుంటే మాత్రం తొలగిస్తారు, ఇదెక్కడి న్యాయం.. ? ఉదహారణకు భూ ప్రక్షాళనకు మందు 317సర్వే నెంబర్ గతంలో ప్రభుత్వ భూమిగా ఉంది, కానీ నేడు అది ప్రవేట్ వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయబడి ఉం(దా)ది అనేది సత్యం. ఇది రెవిన్యు అధికారుల మాయ కాదా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో చెరువుల్లో పోలాలు చేసి అక్రమించుకుంటున్నా డబ్బులిస్తే వారి జోలికి పోవడం లేదు.మండల కేంద్రంలో ఉన్న లావణి పట్టా భూముల్లో ప్రవేట్ భవనాలు నిర్మాణాలకు ఏలా పర్మీషన్ ఇస్తారు. ప్రభుత్వ భూములను అరికట్టాల్పిన ప్రభుత్వ అధికారులే, ప్రభుత్వ భూములను కొల్లగొట్టడానికి కాసులకు కక్కుర్తి పడ్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ, లావణి పట్టా భూములకు రక్షణ చర్యలు చెపట్టి కారకులెవ్వరైన చట్టరీత్య చర్య తీసుకోవాలి.అదే విదంగా ప్రభుత్వం ఆదాయానికి గండి కొడ్తున్న అక్రమ వెంచర్లపై ఉక్కుపాదం మోపి, ప్రభుత్వ నిబందనల మేరకు మాత్రమే వెంచర్లు వెలిసేలా చర్యలు తీసకోవాలి.

**ప్రభుత్వ, లావణి పట్టా భూములను కపాడే అధికారులు లేరా ....?**

మండల కేంద్రంలోని తహశీల్దార్ భవనం నిర్మాణమైన సర్వే నెంబర్ 374లో అనేక ఎకరాల లావణి పట్టా భూమి ఉందని, ఉండాలని గతంలో జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఇట్టి భూమి లావాని పట్టాఅని సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. కానీ అందకు బిన్నంగా మండల కేంద్రంలో పాతిన సూచికబోర్డును లేకుండా చేసి, సదరు భూములను క్రయవిక్రయాలకు పాల్పడుతున్నా పట్టించుకున్నా అధికారులేరని నాల భూములను ఏలా విక్రయిస్తారని, వెంటనే సదరు నాలా భూమిని రక్షించే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని మండల ప్రజలు కొరుతున్నారు. అదే విదంగా నాల భూముల్లో ప్రవేట్ నిర్మాణాలు ఏలా చేపడుతారని, వీరికి గ్రామపంచాయతీ గానీ, అధికారులు గానీ ఏలా పర్మీషన్లు ఇస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు, పాలకుల అండతొనే ఏ భూముల అని చూడకుండా రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయని, భూ ప్రక్షాళనకంటే ముందు ప్రభుత్వ భూమిగా ఉన్న భూములు నేడు పట్టాభూములుగా ఏలా మారుతాయని, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ భూములుగా రక్షించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకు ఉన్నతాధికారులు చొరువచూపి ప్రభుత్వ భూములు, లావణి పట్టా భూములను రక్షించడంతోపాటు అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### ప్రభుత్వ భూములను,లావణి పట్టా భూములను రక్షించుకునే బాద్యత అందరిది : తహశీల్దార్ యోగీశ్వర్‌రావు



ప్రభుత్వ భూములను రక్షించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ప్రభుత్వ భూములను అక్రమించుకున్నా అవి ఎప్పటికి ప్రభుత్వ భూములుగానే ఉంటాయి,ప్రభుత్వ భూములను ఎవ్వరు అక్రమించుకోవద్దు, అదే విదంగా లావణి పట్టా భూములు మండల కేంద్రంలోనే కాదు మండలంలో ఎక్కడ ఉన్నా వాటిని ఎవ్వరు కొనుగోలు చేయొద్దు. కొనుగోలు చేసుకుని నష్టపోవద్దని సూచిస్తున్నాం. ఒకవేళ ఎవ్వరైన ఉంటే ప్రభుత్వం చట్టరీత్య చర్యలు తీసుకుంటుంది.

# ఓరుగల్లులో వీరయ్య సందడి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా మెగాస్టార్ అభిమానులతో ఉత్సాహం ఉరకలెత్తింది. చప్పట్లు, ఈలలు, కేరింతలతో మైదానం హోరెత్తింది.దీంతో చిరంజీవి, ఆయన కుమారుడు రాంచరనళ్లు ఆనంద భాష్పాలు రాల్చారు. వారి హృదయాలు పులకించిపోయాయి. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ ఓరుగల్లు ప్రాంత వాసులు తన పట్ల గతంలో చూపిన, ఇప్పుడు చూపుతున్న స్వచ్ఛమైన ప్రేమాభిమానాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు వాల్తేరు వీరయ్య సినిమా అద్భుత విజయం సాధించడానికి సహకరించిన అభిమానులు, ప్రేక్షకులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# జడ్పీ గోడౌన్‌కు ఈవీఎంల తరలింపు

## పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, జనవరి 28, ప్రభాతవార్త :**

పాత కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎంల గోడౌను జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని గోడౌన్‌కు తరలిస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పర్యవేక్షించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంను వైద్య కళాశాలకు కేటాయించిన సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోదాములో ఉన్న ఈవిఎంలను శనివారం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తున్నారు. అదే విధంగా జిల్లాకు నూతనంగా వచ్చిన 2603 బ్యాలెట్ యూనిట్‌లు 2034 కంట్రోల్ యూనిట్‌లను జడ్పీలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చి సీసీ ఫుటేజీలను కలెక్టర్ పరిశీలించారు.

ఈవీఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సీసీ టీవీ కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారి శిరీష, ఖమ్మం, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారులు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఈసీఐఎల్ ఇంజనీర్లు భానుప్రకాష్, రాజుశేషు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దశరథ్, ఈఈ పంచాయితీరాజ్ కెవికె శ్రీనివాసరావు, ఎలక్షన్ తహశీల్దార్ శ్రీనివాస్‌రావు, రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నుండి పగడాల నాగరాజు, బీజేపీ పార్టీ నుండి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ నుండి గోపాలరావు, వైసీపీ పార్టీ నుండి కృష్ణమోహన్, సీపీఐ పార్టీ నుండి లక్ష్మీనారాయణ, సీపీఎం నుండి ప్రకాష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యసేవలో దంతెవాడ జిల్లా ఎస్పీ సిద్దార్ధ్‌థివారీ

**భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని శనివారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం దంతెవాడ జిల్లా ఎస్పీ సిద్దార్ధ్‌థివారీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. భద్రా ద్రి చేరుకున్న ఈయనకు పట్టణ ఎస్సై మధుప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీస్వామి వారి దేవస్థానం వద్దకు తీసుకుని వచ్చారు. దేవస్థానం వద్దకు చేరుకున్న ఎస్పీకు సిద్దార్‌థివారీకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఎస్పీ శ్రీస్వామి వారి అంతరాలయం ప్రాంగణం ముందు గల ధ్వజస్థంబాన్ని దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ దేవాలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్ధప్రసాద వితరణ గావించారు.

# అధికారులు, సిబ్బందికి రోల్ క్లారిటీ ఉండాలి

## - వర్టికల్ ఇంచార్జి అధికారులతో ఎస్పీ సమీక్ష

**కొత్తగూడెం క్రైం, జనవరి 28 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో అమలవుతున్న వర్టికల్స్‌పై పోలీస్ అధికారులు, సిబ్బందికి రోల్ క్లారిటీ ఉండాలని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో వర్టికల్ ఇంచార్జి అధికారులతో ఆయన సమీక్షించారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతీ ఒక్క అధికారి, సిబ్బందికి విధులను విభజించి వర్టికల్స్ రూపంలో వారి సేవలను వినియోగించడం జరుగుతుందని, ఎవరికి కేటాయించిన పనిని వారు బాధ్యతగా, సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అక్కడ పనిచేసే అధికారులు, సిబ్బంది వారికి న్యాయం చేకూర్చే విధంగా భరోసా కల్పించాలని కోరారు. పోలీస్‌శాఖలో వినియోగిస్తున్న సాంకేతికత పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాజగోపాల్, రమాకాంత్, సత్యనారాయణ, నాగరాజు, రాజు, వసంత్‌కుమార్, అబ్బయ్య, ఉపేందర్, నాగరాజు, రెడ్డి, ఎస్సై కార్తీక్, ఐటీ సెల్ సిబ్బంది, డీసీఆర్‌బీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్..ద్విచక్ర వాహనం ఢీ

### -ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**చిట్యాల, జనవరి 28, ప్రభాతవార్త**

ఇసుక ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలం లోని లక్ష్మీపురం తండ వద్ద శనివారం సాయంత్రం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన నానవేణి చిన్న(70), బీనవేణి సారంగం అనే వ్యక్తులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కాలువపల్లి నుండి ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ లక్ష్మీపురం తండ వద్ద ఢీకొనడంతో నానవేణి చిన్ని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మరో వ్యక్తి సారంగంకు తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. వెంటనే స్థానిక గ్రామస్థులు తీవ్ర గాయాలైన సారంగంను



108వాహనంలో ఆసుపత్రికి



తరలించినట్లు తెలిపారు.

# భయాందోళనలో మరిపెడ ప్రజలు

### - ౧౦ రోజుల్లో 8 వరుస దొంగతనాలు - తాళం వేసి ఉన్న ఇళ్లు, షాపులే దొంగల టార్గెట్
### - రక్షణ కల్పించాలని వేడుకుంటున్న మున్సిపాలిటీ ప్రజలు



**మరిపెడ, జనవరి 28, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలో ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. తాళం వేసి ఉన్న ఇళ్లు, షాపులను టార్గెట్ చేస్తూ దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. దీంతో ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుతుందోనని ప్రజలు బెంబేలె త్తుతున్నారు. 10 రోజుల్లో 5 షాపులు, 3 ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. ఈ నెల 18న ఎల్లం పేట గ్రామానికి చెందిన రఘు, కొండ రుద్రకు చెందిన ఇళులన తాళం వేసి ఉండగా దొంగతనానికి పాల్పడుతుండగా దొంగను గ్రామ స్తులు పట్టుకొని చితకబాది పోలీసు లకు అప్పగించారు. అదే రాత్రి ఎల్లంపేట స్టేజితండాకు చెందిన ఎస్‌కె. జానిమియా ఇంటి తాళం పగులకొట్టి బంగారం ఎత్తుకెళ్లారు. 20వ తేదీన మున్సిపాలిటీ కేంద్రంలో సూర్యతేజ మార్ట్స, సూపర్‌మార్కెట్ తాళం పగులకొట్టే యత్నం చేస్తున్న క్రమంలో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో దొంగల ప్రయత్నం విఫలమైంది. ఈ నెల 22న మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీరామ పెట్రోలు బంక్ ఎదురుగా ఖమ్మం, వరంగల్ ప్రనధాన రహదారిపై ఉన్న ఆదిత్య ఎలక్ట్రానిక్ షాపులో అర్ధరాత్రి దొంగలు ప్రయత్నిస్తుండగా పక్క షాపు వారు అప్రమత్తం కావడంతో దొంగప్రయత్నం విఫలమైంది. అదేవిధంగా మున్సిపాలిటీ కేంద్రం లో 26న శ్రీబాలాజి ఐరన్ అండ్ హార్డ్వేర్ షాపులో దొంగలు పడి 25 వేల నగదు గల హార్డు డిస్క్ దొంగిలించారు. యాజమాని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సిఐ సాగర్ విచారణ చేపట్టారు.

**పోలీసులకు సవాల్‌గా మారిన దొంగలు**

గత పది రోజులుగా దొంగలు చోరీలకు పాల్పడుతుండడంతో అటు గ్రామాలు, ఇటు మున్సిపాలిటీ ప్రజలకు రాత్రి సమయంలో కంటి మీద కునుకు ఉండడం లేదు. తాళం వేసి ఊళ్లకు వెళ్ళాలంటే ప్రజలు జంకుతున్నారు. పోలీసులు వినియోగించే ఆధునిక టెక్నాలజీ కన్న దొంగలు వినియోగించే టెక్నాలజి మిన్న అనే విమర్శలు మున్సిపాలిటీ ప్రజల నుండి వినిపిస్తున్నాయి.

# మళ్ళీ జరిగితే మా చేతిలో శిక్ష తప్పదు ..!

**-దారి తప్పిన అటవీ శాఖకు గుణపాఠం చెపుతాం**

**-గుడి విధ్వాంసాన్ని పరిశీలించిన పోలీసు అధికారులు**

**-జిల్లా కలెక్టర్, ఎస్పీలు దృష్టిపెట్టి కఠినంగా శిక్షించాలి**

**-ఈ సంఘటన మళ్ళీ జరిగితే ఫారెస్టు అధికారులను తరిమి కొడతాం**

**-ఆదివాసీ సంఘాలు, ర్ట్రాష నాయకులు మైపతి అరుణ్‌కుమార్, మంకిడి బుచ్చయ్య, లచ్చుపటేష్, రాంబాబు**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

సారలమ్మ గుడిని ధ్వంసం చేసిన సంఘటనలు మళ్ళీ ఏజెన్సీ గ్రామాలలో జరిగితే ఆదివాసీల చేతిలో శిక్ష తప్పదని గిరిజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు హెచ్చరించారు. రాస్తారోకో అనంతరం సారలమ్మ గుడి వద్దకు చేరుకున్న నాయకులు దృశ్యాన్ని పోలీసు అధికారులకు చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరిగితే ఆదివాసీల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. అటవీ శాఖ దారి తప్పిన సంఘటనలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు గతంలో జరిగాయని, మళ్ళీ మళ్ళీ జరుగుతున్నాయని, అటవీ శాఖ అధికారులు మాత్రం ఆదివాసీలపైనే దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఇదే మండలంలోని కొడిశల గ్రామంలో రేజంర్ అధికారి ఇలాంటి దాడులకే పాల్పడ్డారని, అదేవిధంగా తాడ్వాయిలోని వైల్డ్‌లెఫ్ రేంజర్ క్రింది స్థాయి అధికారులు ఆ బాటలోనే నడుస్తున్నారని, ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. జరిగిన సంఘటన చాలా దారుణమని, ఆదివాసీల కుల సాంప్రదాయాన్ని సిగ్గు పడే విధంగా చేసారన్నారు. ఆదివాసీలంతా ఈ సంఘటనను జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. దొంగల దోపిడి వలనే అటవీ శాఖ అధికారులు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు దృష్టి పెట్టి ఇందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ సంఘటన మళ్ళీ జరిగినట్లు అయితే ఫారెస్టు అధికారులను తరిమి కొట్టాల్సి వస్తుందని అన్నారు. సారలమ్మ గుడి వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పోలీసు అధికారులకు సమర్పించారు. మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ఆదివాసీ సంఘం నాయకులు ఈక రామన్న, మోకాళ్ళ వెంకటేష్, శ్రీనివాస్, బొర్నిబెల్లి గణేష్, మహిళా సంఘం నాయకులు బంగారు నర్సమ్మ, మోకాళ్ళ లక్ష్మీ, మైపతి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు తప్పక వస్తుంది

### -మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి28 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్‌లో జూనియర్ మార్కెట్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జన్ను విజయ్‌కుమార్‌కు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా శనివారం స్థానిక మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు ఉత్తమ ఉద్యోగి విజయ్‌కుమార్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెంతల రాజ్‌కుమార్, తాటికాయల వరుణ్, బీఆర్‌ఎస్‌పార్టీ నియోజకవర్గ యూత్ నాయకులు మారపల్లి ప్రసాద్‌బాబు, తాటికాయల చేతన్, నాయిని నరేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ సిబ్బంది, వ్యాపారులు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

**దేవరుప్పుల, జనవరి28 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలకేంద్రంలోని భార్గవి ఫంక్షన్‌హాల్‌లో కడవెండి గ్రామానికిచెందిన బీఆర్‌ఎస్‌ప ఆర్టీ సీనియర్ నాయకులు బెల్లి పుష్పలీల-సోమయ్య దంపతుల చిన్నకుమారుడు భాస్కర్ యాదవ్-సౌమ్య వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఎంపీపీ బస్వసావిత్రి మల్లేశం, జడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్ బోనగిరి యాకస్వామి, యువజన నాయకులు గాదరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త**



ఉత్తమ అవార్డులు అందు కున్న పలువురు అధికారులు, సిబ్బందికి శనివారం ఘనంగా సన్మానించారు. 74వ గణ తంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధిహామి ఇసి కిషోర్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో ఎపిడి సాయిచరణ్, ఎంపిపి బాదావత్ విజేందర్ చేతుల మీదు గా సన్మా నం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రకాష్, సూరి ంెటెంట్ దయాకర్, ఏపివో అరుణ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు నరేందర్, రజిత, ఉపాధిహామి టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

**కృష్ణచైతన్య ఆధ్వర్యంలో....**

కాగా టిఆర్‌ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్య ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పూల్‌సింగ్‌తో పాటు పోలీస్టేషన్‌లో కానిస్టేబుల్ జ్ఞానేశ్వర్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, డిప్యూటి తహసీల్దార్, మధు, ఎఎస్ఐ లక్ష్మణ్‌మూర్తి, ఆర్ఐ స్వామి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల మూడు రమేష్, పింగిలి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**పరకాల, జనవరి 28, ప్రభాతవార్త**

వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూవరులను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీర్వదించారు. శనివారం పరకాట పట్టణంలోని జిఎస్ఆర్ గార్డెన్‌లో పరకాల మున్సిపాలిటి 14వ వార్డు అధ్యక్షుడు బండి వెంకటేష్ సోదరి అఖిల- క్రాంతికుమార్‌ల వివాహ వేడుకకు హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, పిఏసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు బొల్లె బిక్షపతి, రమణారెడ్డి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ఒంటేరు సారయ్య, మార్క ఉమాదేవి రగుపతిగౌడ్, పసుల రమేష్, శనిగరం రజిని నవీన్, నాయకులు అనిల్‌కుమార్, గొర్రె రాజు,



మెులుగూరి శ్రీనివాస్, బండి రమేష్, దినేష్, సుజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పద్దతుల్లో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు



**రాయపర్తి, జనవరి 28, ప్రభాతవార్త:**

నూతన పద్దతుల ద్వారా వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ విస్తరణ అధికారి డా.మహేందర్ అన్నారు. శనివారం కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో మండలంలోని కొండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం చేయడం కంటే యాంత్రీకరణ వైపు వెళ్లాలని, రసాయనిక పురుగు మందుల కూలీలను ఉపయోగించి పిచికారి చేయడం కంటే డ్రోన్‌ద్వారా పిచికారి చేసుకున్నట్లయితే సమయం తగ్గుతుందని సుమారుగా ఒక ఎకరానికి పది నిమిషాల సమయం పడుతుందని కూలీలకు అయ్యే ఖర్చు, 500-800 రూపాయలు తగ్గుతుందని తద్వారా దిగుబడి పెరుగుతుందని తెలిపారు. అనంతరం డాక్టర్ రాజన్న మాట్లాడుతూ డ్రోన్ ద్వారా పిచికారి చేయడానికి తక్కువ నీరు అవసరమవుతుంది. గాలి వేగం తక్కువగా ఉన్నప్పుడు సాయంత్రం వేలల్లో పిచికారి చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా వాతావరణ కాలుష్యం తగ్గుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సస్యరక్షన విభాగం డా.రాజు, సేద్య విభాగం డా.సౌమ్య, మండల వ్యవసాయాధికారి వీరభద్రం, గ్రామ సర్పంచ్ కర్ర సరిత రవీందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, బిందు, రాజేష్, రైతులు ఆవుల కేశవరెడ్డి, పుల్ల ఎల్లగౌడ్, రంగారెడ్డి, గ్రామ రైతు సంఘం అద్యక్షులు పాల్గొన్నారు.

# ఒకరి తాపం... పలువురికి శాపం!

## ధూమపాన నిషేదమెక్కడా?

**పరకాల- ప్రభాతవార్త:**

ఒకరి తాపం పలువురికి శాపంగా మారుతోంది. బహిరంగ దూమపానంతో సిగిరేట్, బీడి కాల్చే వారి కన్నా ఆపోగ పీల్చే వారు సైతం అనారోగ్యానికి గురి అవుతున్నారు. కాగా ప్రభుత్వాలు బహిరంగ దూమపానాన్ని నిషేదించాయి. అయినా నిషేదిత చర్యలు మచ్చుకైనా కానరావు. నడిరోడ్డు మీద పొగ తాగి వదిలే వాల్లు ఎందరో? విక్రయించే ప్రాంతాలు డబ్బులు కిరాణా కొట్ల వద్ద సిగిరెట్, బీడీ కాల్చే వారెందరో? అక్కడికి వచ్చిన వారికి ఆ పొగను పీల్చే దుస్థితి నెలకొంటుంన్నది. పరకాల ప్రాంతంలో బస్ స్టేషన్ చుట్టూరా విక్రయి కేంద్రాలే ఎక్కువ. ఎక్కడ బడితే అక్కడ ఇష్టారాజ్యంగా దూమనానం చేస్తున్నా ఎవరు పట్టించుకోరు. నియంత్రించాల్సిన పోలీసులు కేవలం వాహనాలు తనిఖీలు చేస్తున్న వారి ముందే దీమాగా ధూమపానం చేస్తుండడం గమనార్హం. అయినా వారిని అదేమి పట్టదు. హెల్మెట్ లేదనో, వాహనానికి సంబంధించిన కాగితాలు లేవనో, ఇన్సూరెన్స్ లేదనే సాకుతో ఎన్ని కేసులు పూర్తి అయ్యాయని నిరూపించుకోవడం తప్ప అన్ని ప్రజలు అంటున్నారు. గుట్కాలు అంబర్ లాంటి ఉత్పత్తులపై నిషేధమంటూ అనేక మందిపై కేసులు పెట్టడం గమనార్హం. చేతులు తడిపిన ఇందులో కూడా ఉండటం విశేషం. నిషేదిత పేరుతో అప్పట్లో నెలసరి మామూళ్లు కూడా అందేవని సమాచారం. పొగాకు ఉత్పత్తులతో ఏ లాంటి నిషేదం లేదని న్యాయస్థానం చెప్పే వరకు వాటికి విముక్తి లభించలేదు. దాంతో పాటే ఒక రకమైన సిగిరెట్‌ను నిషేదించడం జరిగింది. అలాగే బహిరంగ ధూమపానం నిషేధమంటూ పేర్కొన్నారు. అయినా ఆ దిశలో ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు ఇప్పటి వరకు లేవని జనం అంటున్నారు. కాగా ఇప్పటికైనా పరకాల పోలీసులు బహిరంగ దూమాపానం నిషేదంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించాలని వరంగల్ పోలీస్ కమీషనర్‌ని ప్రజలు కోరుతున్నారు.

# బిజెపిలో చేరిన 50 మంది యువకులు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ రూరల్ మండలం వట్టెలం, అచ్చన్నపల్లి గ్రామాల నుండి కురుమ సంఘం అధ్యక్షులు ఎగుర్ల అనిల్, దానె తిరుపతి ఆధ్వర్యంలో 50 మంది గ్రామస్తులు, యువకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, అధికార ప్రతినిధి గోపు బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవికిషోర్, నందగిరి రాహుల్‌గౌడ్, గుడిసె



రమేష్, బారాజు కిషన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మల్యాల రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## వేడుకగా రథసప్తమి పూజలు



**పరకాల, జనవరి 28, ప్రభాతవార్త**

పరకాల నియోజకవర్గంలో రథసప్తమి వేడుకలు శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే మహిళలు లేచి తలంటి స్నానం చేసి ఇంటి ఆవరణలో పిడకలతో పరవన్నం వండి సూర్యభగవానికి నైవేధ్యంగా సమర్పించారు. అదేవిధంగా పరకాల పట్టణంలో గల వివిధ దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. అన్ని ఇళ్లలో భక్తిశ్రద్దలతో సూర్యభగవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చేతికీ చెవికి రికాముండదు

### చెడు వ్యసనాలకు భయం ఉండదు

### - ఇది సెల్ మాయాజాలం

**పరకాల- ప్రభాతవార్త**

విజ్ఞానం ముదిరితే వినాశనం... అనే సూక్తి సెల్‌ఫోన్ పట్ల సాక్షాత్కరిస్తోంది. ప్రపంచ నలుమూల విశేషాలను తెలుసుకునే సౌలభ్యం కోసం సెల్‌ఫోన్‌ను రూపొందించారు. అరచేతిలో వైకుంఠం అన్న చందంగా ప్రస్తుతం అరచేతిలో ప్రపంచం అన్న రీతిలో మారిపోయింది. సెల్‌నెట్ వర్క్ ద్వారా అనేక విజ్ఞాన పరమైన విషయాలు నొక్కితే చాలు ప్రత్యక్షమవుతున్నాయి. అన్ని విషయాలను సెండ్లలో తెలుసుకునే వీలు ఏర్పడింది. అనే రీతిలో దీపం కింద చీకటిలా అనార్థాలు కలిగించే బెట్టింగ్ గేమ్స్, జూదం లాంటి చెడు వ్యసనాల సమాచారం ఉంది. అడ్వాన్స్ స్థాయిలో ఉన్న పదవ తరగతి పిల్లలు సైతం ముందు గేమ్స్ ఆ తర్వాత పోర్న్‌కు అలవాటు పడుతున్నారు. ఈ క్రమంలో చేతికి చెవికి రికాముండడం లేదు. చెడు వ్యసనాల పట్ల వారికి భయం ఉండడం లేదు. నిత్యం మానవ మృగాల దుష్ట చర్యలు పత్రికల్లో టీవిల్లో సోషల్ మీడియాలో నిత్యం కృత్యమైపోయాయి. చిన్న పిల్లలు సైతం కామిక్ చూస్తూ కేరింతలు కొడుతున్నారు. అలాంటిది తొండ ముదిరి ఊసరవెల్లిగా మారిన విధంగా నేటి బాలలే రేపటి కీచకులమవుతున్నారనేది వాస్తవం. సెల్ మాయంతో రిహార్సిల్ అయిపోయాయని, ఇక ప్రాక్టికల్స్ మిగిలాయి. 10వ తరగతి విద్యార్థులు చర్చించుకోవడం గమనార్హం. కార్మికులు కార్షకులు పనివాళ్లు సైతం సెల్‌ఫోన్‌కు బానిసలైపోయారు. సదా వారి సెల్ ఉంటే చేతిలో లేదా చెవి దగ్గర అనే తరహాలో వినియోగిస్తున్నారు. కొందరైతే సెల్‌ఫోన్‌లోనే లీనమైపోతున్నారు. ఎవరన్నా పిలుస్తే వినిపించుకోని దౌర్భగ్య పరిస్థితి కల్పించింది. ప్రధానంగా అరాచకాలకు కీచక పర్వాలకు ఆనవాలంగా సెల్‌ఫోన్‌లు మారిపోయాయి. అందుకే విజ్ఞానం ముధిరితే వినాశనమే అంటున్నారు. వినాశకాలే విపరీత బుద్ధి అని బహిరంగంగా అంటున్నారు.

## గ్రూప్ 4 నోటిఫికేషన్ గడువు పెంచాలి

**కేసముద్రం, జనవరి 28, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-4 ఉద్యోగాల ధరఖాస్తుల స్వీకరణ తుది గుడువును పొడిగించాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ డిమాండ్ చేసారు. ఇప్పటికే చాలా మంది నిరుద్యోగులు నోటిఫికేషన్‌లో కోరిన విధంగా ధరఖాస్తులు పెట్టుకోలేకపోయారని, తహసిల్ కార్యాలయాల ద్వారా సర్టిఫికెట్లు పొందడంలో ఆలస్యం జరుగుతున్న కారణంగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవడంలో కూడా ఆలస్యం జరుగుతున్నదని దీనిని ధృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ధరఖాస్తుల తుది గడువును మరి కొన్ని రోజుల వరకు పెంచాలని కోరారు. అలా చేయకుంటే చాలా మంది నిరుద్యోగ యువకులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.

# విద్యుత్ సరఫరాలేని పశువైద్యశాల..!

**- అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం శూన్యం**

**- కరెంట్ కనెక్షన్ లేకపోవడంతో అందుబాటులో లేని వ్యాక్సిన్‌లు**

**- మద్యం ప్రియులకు అడ్డాగా మారిన పశువుల ఆస్పత్రి**



**శాయంపేట, జనవరి 28 ప్రభాతవార్త :** పేరుకు మాత్రమే పశువుల ఆస్పత్రి... ఇప్పటివరకు కరెంటు కనెక్షన్ కూడా లేదు.. అధికారులకు గ్రామ సభలలో ఎన్నిమార్లు విన్నివించినా ఫలితం లేకుండా పోయింది. పాడైపోయిన కిటికీలు, భవనానికి పగుళ్లు చినుకుపడితే కురుపు.. చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో పక్కనే ఉన్న బార్‌షాపుకు వచ్చే మద్యం ప్రియులు అక్కడే తిష్టవేసి మద్యం సేవించడం, అలాగే బహిర్భూమికి వెళ్లుతూ పరిసరాలు అపరిశుభ్రం చేస్తున్నారు. ఇంత అపరిశుభ్ర వాతావరణంలో ఒక పశువైద్యశాల ఉండడంతో వైద్యాధికారులు, సిబ్బంది ఇబ్బందులు వర్ణణాతీతంగా ఉన్నాయి..... శాయంపేట మండలకేంనరదంలోని రైతన్నలకు పశువులను సంరక్షి చుకోవడానికి ఆధారమైన పశువైద్యశాల భవ నాన్ని 2015లో అప్పటి శాసనసభ్యులు తెలం గాణ తొలి సభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదనాచారి ప్రారంభం చేశారు. అప్పుడు ప్రారంభం చేశారు.. కానీ ఇప్పటివరకు కూడా ఎలాంటి వసతులు కల్పించకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత అభివృద్ధి చెందింది అంత అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పుకోవడం కాదు... ఒకసారి ఈ భవనానికి అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ వచ్చిచూస్తే తెలుస్తుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం ఎంత అభివద్ధి చెందిందో ఈ భవనం పక్కనే రైతు వేదిక ముందు బార్‌షాపు, రైతువేదికకు ఎన్నిసార్లు సమావేశానికి అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చి సమావేశాలు నిర్వహిస్తూనే ఉంటారని ఈ మండలానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైంపర్సన్‌గండ్ర జ్యోతి ఈ ఇద్దరు గండ్ర దంపతులకు ముఖ్య అనుబంధం ఉన్న మండల కేంద్రం శాయంపేట మండలకేంద్రం. మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ సభ్యులు మెతుకు తిరుపతిరెడ్డి కూడా ఈ భవనాన్ని చూసింది. లేదు వసతులు కల్పించింది లేదు. దేశానికి రాష్ట్రానికి వెన్నముక రైతు కష్టాలకు చలించిపోయి సీఎం కేసీఆర్ రైతులకు అన్నిసౌకర్యాలు కల్పించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం అంటారు కానీ మండలకేంద్రంలో మాత్రం అది శూన్యంగా కనిపిస్తుంది. రైతులకు ముఖ్యంగా కావల్సింది రైతుల సంరక్షణ ఈ రైతుల సంరక్షణలోనే ప్రభుత్వం విఫలమైంది. రైతుకలు పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతన్నలు పంటలు పండించి ఆహారధాన్యాలను ప్రజలందరికి అందించగలుగుతారు. మరి మండలకేంద్రంలో పశువుల ఆస్పత్రికి రావాలంటే పశువులకు వైద్యం చేయించాలంటే వైద్యశాలలో వసతులు సరిగా ఉండవు. పశువులకు వైద్యం చేయించాలంటే సరైన వ్యాక్సిన్లు దొరకవు, చుట్టు అపరిశుభ్ర వాతావరణం, పశువులకైనా మనుషులకైనా ఆస్పత్రికి వెళ్లాలంటే చుట్టూ ఉండే వాతావరణం శుభ్రంగా ఉంటేనే వచ్చిన డబ్బులు సగం మటుమాయమైపోతాయని లేకపోతే వచ్చిన జబ్బుకాస్త పెరుగుతుందని ఇదేనా రైతన్నలకు అందించే బహుమానం అంటు పలువురు రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.




## విద్యార్థిసంఘాల దీక్షను విజయవంతం చేయాలి



**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :** కేయూ విద్యార్థిసంఘాలు ఎస్ఎఫ్ఐ, బీఎస్వ్ బీసీ విద్యార్థి సంఘం, ఎస్ఎస్ఎఫ్ టీవీవీ విదాయర్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం యూనివర్శిటి గెస్ట్ హౌస్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ కాకతీయ యూనివర్శిటీలో అడ్మిషన్ పొందిన ఎస్ఎఫ్‌సీ రెగ్యులర్ తేడా లేకుండా విద్యార్థులందరికి హాస్టల్ వసతి కల్పించాలని గత రెండునెలలుగా విద్యార్థులు విద్యార్థిసంగం నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ యూనివర్శిటీ అధికారులు మొండివైఖరితో విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. యూనివర్శిటీ అధికారుల మొండి వైఖరికి నిరసనగా ఈనెల 31న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్షను యూనివర్శిటీ మొదటి గేటు వద్ద నిర్వహించడంకోసం విద్యార్థిసంఘాల నాయకులు నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా సెక్రటరీ మంద శ్రీకాంత్, బీఎస్ఎఫ్‌కెయు అధ్యక్షులు కల్లేపల్లి ప్రశాంత్, బీసీ విద్యార్థిసంఘం కేయూ ఇన్‌చార్జిఆరేగంటి నాగరాజు, టీవీవీ ఇన్‌చార్జి గణేష్, ఎస్ఎస్ఎఫ్ కేయు ఇన్‌చార్జి నాస్తిక్ శివ, ఎస్ఎఫ్ఐ కేయూ అధ్యక్షులు హతీరామ్ పోలీస్ పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం చెక్కుల పంపిణి



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో హనుమకొండ తహసీల్దార్ రాజ్‌కుమార్ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్ పథకం కింద చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ మాట్లాడుతూ కేసిఆర్ దేశంలోనే ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో మన నియోజకవర్గంలో హనుమకొండలో 1100 కోట్ల రూపాయలతో మల్టీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ హాస్పిటల్ నిర్మాణం పనులు పరిశీలించడానికి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు వచ్చారన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్యమంత్రి కేసిఆర్ కళ్యాణలక్ష్మి షాదీముబారక్ పథకం కింద ఆర్థికంగా వెనుకబడిన ప్రతి కుటుంబంలోని ఆడపిల్ల వివాహానికి రూ. 100116 అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్, కార్పొరేటర్ చెన్నం మధు, తదితర కార్పొరేటర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీపీ

**శాయంపేట, జనవరి 28 ప్రభాతవార్త :**



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వ్యక్తిగత సహాయకులు వినోద్ తండ్రి ఇటీవల పరమావధించగా శనివారం వారి స్వగ్రామమైన హుజూర్‌నగర్ నల్గొండ జిల్లా వారి ఇంటివద్దకు వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడినడ, మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, వారితోపాటు వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడినడ, మాజీ మార్కెట్ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ జిల్లా ఫోరం అధ్యక్షులు మోహిబోద్దీన్, గట్లకనిపర్తి గ్రామ ఎంపీటీసీ బతినతని రజనీ సత్యం, శంకర్, బీఆర్ఎస్ నాయకులు తదితులు పాల్గొన్నారు.

# టిజివో డైరిని ఆవిష్కరించిన చీఫ్‌విప్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం(టిజీవో) హన్మకొండ జిల్లా నూతన సంవత్సర డైరీని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఐడీఓసీలోని టీజీవో భవన్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గెటిజెడ్ అధికారుల సంఘం సభ్యులను ఉద్దేశించి చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అధికారుల పాత్ర మరువలేనిదని, సకల జనుల సమ్మె సమయంలో ప్రస్తుతం మంత్రి నాటి ఉద్యమనేత శ్రీనివాస గౌడ్ నాయకత్వంలో అధికారులు అందరు సమ్మె సమయంలో ప్రస్తుతం మంత్రి నాటి ఉద్యమ నేత శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో అధికారులు అందరు సమ్మెలో పూర్తిస్థాయిలో పాల్గొనడం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో అధికారుల సహకారంతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్ధవంతంగా అందుతున్నాయని అన్నారు. తనకు వ్యక్తిగతంగా ఉద్యోగులతో ఎంతో అనుబంధం ఉందని వారి సంక్షేమం కొరకు తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. భవనం నిర్మించుటకు స్థలం కేటాయిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీవో హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్మోహనరావు, మురళీధర్‌రెడ్డి, అంజద్‌అలీ, డా. ప్రవీణ్‌కుమార్, ఫణికుమార్, కిరణ్‌కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, నారాయణ, డీఆర్‌డీవో శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, జీవరత్నం, డీసీవో సంజీవరెడ్డి, అన్వర్, హుస్సేన్, డా. మహేష్‌కుమార్, మాధవి, కవిత పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**జఫర్‌గడ్, జనవరి28 ప్రభాతవార్త :** మండలంలోని హిమ్మత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రోటరీక్లబ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గ్రామసర్పంచ్ తాటికాయల అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులపట్ల ఇంత అభిమానంతో రోటరీక్లబ్ వారు పదవ తరగతి విద్యార్థులకోసం కష్టపడి మెటీరియల్స్‌ను సద్వినియోగం చేసుకుని ప్రతీ విద్యార్థి టెన్ బై టెన్ జీపీఎస్ సాధించి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రెసిడెంట్ దీకొండ నరసింహారావు, సెక్రటరీ కుమారస్వామి, పీడీ భాస్కర్‌రెడ్డి, ఎంపీటసీఈ యారా నీలమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ యార మంజుల తదితరులు పాలొన్నరు.

# ఫిబ్రవరి 10నుంచి పీజీ మూడవ సెమిస్టర్ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :** కేయూ పరిధిలోనున్న పీజీ మూడవ సెమిస్టర్ పరీక్షలను ఫిబ్రవరి 10నుంచి జరుగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు జరుగుతాయని, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పరీక్షకు హాజరు కావాలని మిగతా విష యాలను కేయూ వెబ్‌సైట్‌లో చూడాలని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ జ్యోతి తెలిపారు.

# మహిళలు ఆర్ధిక పురోగతిని సాధించాలి: ఎమ్మెల్యే పెద్ది

**- కుట్టుమిషన్లను అందించిన ఎమ్మెల్యే**

**నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార**

మహిళలు ఆర్ధిక పురోగతిని సాధించాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం నాక్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం.తెలంగాణ రాష్ట్ర భవన అండ్ ఇతర నిర్మాణ రంగ కార్మిక సంక్షేమ మండలి వారి సౌజన్యంతో ఎన్ఏసి (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్) స్కిల్ డెవలప్మెంట్ సంస్థ నర్సంపేట వారి ఆధ్వర్యంలో 90 రోజులు ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించడం కోసం ఎన్నో ఆలోచన చేసాము.చేసిన ఆలోచనలన్నీ ఫలితాలు ఇవ్వకపోవచ్చు కానీ ఈ రోజు ఒక మెట్టు ఎక్కగలిగాము.మహిళలకు ఉపాధి గురించి అవగాహన కల్పించి ప్రభుత్వం తరపున ఉన్న అవకాశాలను తీసుకురావడానికి నాక్ సేవలను ఇక్కడికి తీసుకురావడం జరిగింది.శనివారం మూడవ బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగింది.భవిష్యత్తు తరాలను కాపాడే లక్ష్యంతో ముందస్తు లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ టెక్స్‌టైల్స్ పార్క్‌ను సంగెం మండలంలో తీసుకురావడం జరిగింది.ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరాము. మహిళలకు ఆర్ధిక స్వాతంత్రం రావాలనే లక్ష్యంతో ఈ రోజు నాక్ వారి ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఇక్కడికి తీసుకురావడం జరిగింది.బ్యాచ్‌ల వారిగా ట్రైనింగ్ ఇచ్చి స్కిల్స్ ఉన్నటువంటి వారిని తయారు చేయడం జరిగింది.ఇక్కడ ట్రైనింగ్ తీసుకున్న ప్రతి ఒక్క మహిళకి టెక్స్టైల్ పార్కులో ఎంప్లాయ్మెంట్ ఇచ్చే బాధ్యతను మేము తీసుకుంటాము.నాక్ అనేది



తెలంగాణ ప్రభుత్వ సంస్థ.దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ చైర్మన్ అయితే అర్ అండ్ బి మినిస్టర్ ప్రశాంత్ రెడ్డి వైస్ చైర్మన్.ఈ నాక్ సంస్థ అన్ని రకాల శిక్షణలు ఇస్తుంది.అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను నర్సంపేట నియోజకవర్గ మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.ఈ కార్యక్రమంలో వోడీసీఎంఎస్‌చైర్మన్, ఖానాపూర్ ఎంపిపి, నాక్ సంస్థ ఏడీ డి.గోపాల్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్మెంట్ ప్రసాద్, నాక్ సిబ్బంది అండ్ ట్రైనర్ అనూష, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీడీ బిల్లును తొలగించాలి

**విద్యుత్ సిబ్బందిని బందించిన రైతులు**

**నల్లబెల్లి, జనవరి, 28, ప్రభాతవార్త**

గృహ అవసరాలకు నిరంతరం 24గంటలుగా సరఫరా చేస్తున్న విద్యుత్‌ను విద్యుత్ మాదిరిగానే వ్యవసాయ రంగానికి సైతం 24గంటల విద్యుత్‌ను సరఫరా చేయడంతో పాటు ప్రజలపై అదనంగా మోపిన ఏసిడి బిల్లును తొలగించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ సిబ్బందిని రైతులు గృహ నిర్బందించిన సంఘటన మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రైతుల కథనం ప్రకారం గత ఆరు నెలలుగా వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్‌ను అందించాల్సిన ప్రభుత్వం కేవలం ఆరు గంటలు మాత్రమే సమయ పాలన లేకుండా సరఫరా చేయడంతో అన్నదాతలము ఇబ్బంది పడుతున్నామని ముఖ్యమంత్రి కేసిఆర్ చెప్పిన విధంగా గృహ అవసరాలకు సంబంధించిన



24గంటల విద్యుత్ సరఫరా మాదిరిగానే వ్యవసాయ రంగానికి సైతం 24గంటల విద్యుత్ సరఫరాను చేయాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ నెలలో గృహ అవసరాలకు సంబందించిన విద్యుత్ వినియోగ బిల్లులపై ఏసిడి పేరుతో అదనంగా సుమారు 500ల నుండి 5వేల వరకు వసూలు చేసే ప్రయత్నాన్ని సంబందిత అధికారులు, ప్రభుత్వం విరమించుకోవాలని లేని పక్షంలో రాజకీయాలకు అతీతంగా రైతులందరము ఏకమై నిరసన కార్యక్రమం చేపడుతామని వారు హెచ్చరించారు. అనంతరం స్థానిక విద్యుత్ ఎఇ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని రైతులకు హామి ఇవ్వడంతో సిబ్బందిని రైతులు గృహ నిర్భందం నుండి విడుదల చేశారు. ఈ తంతు సుమారు మూడు గంటలు కొనసాగింది. ఈ నిర్భందం కార్యక్రమంలో స్థానిక రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



**నల్లబెల్లి,జనవరి 28, ప్రభాతవార్త**

విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని అన్ని రంగాలలో రాణించి సమాజంలో సుస్థిర స్థానం కల్పించుకోవాలని టాప్ ఆగ్రో ఫర్టిలైజర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఏరియా మేనేజర్ హింగ్లె రవీందర్‌రావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని రుద్రగూడెం, జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు టి.రాజిరెడ్డి అధ్యక్షతన తాళ్లపాటి ఫౌండేషన్ బాద్యులు డాక్టర్ సుధాకర్ ఆదేశానుసారం తాళ్లపాటి ఫౌండేషన్, టాప్ ఆగ్రోఫర్టిలైజర్స్ ఇండియా ప్రైవేటు లిమెటెడ్ సంయుక్తంగా నిర్వహించిన ఇండియన్ టాలెంట్ హంట్ 2023 కార్యక్రమంలో భాగంగా విద్యుర్థులకు వ్యాసరచన వ్రకృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలతో పాటు మంచి విషయాలను శ్రద్దతో విని వాటిని ఆచరణలో పెట్టే ప్రయత్నం చేస్తే చిన్నతనం నుండే లక్ష్య సాధనలో ముందు వరుసలో ఉంటారన్నారు. ప్రతి విద్యార్థి పోటిత్వంతో స్నేహ సంబందాలను పెపొందించుకొని ఎలాంటి పరీక్షల్లోనైనా సులువుగా నెగ్గే ఆలోచనలను చేయాలన్నారు. ప్రతి విద్యార్థి పౌష్టికాహారాన్ని తీసుకోవడంలో భాగంగా చిరుధాన్యాలు, చక్కని ఫలాలను భుజిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన వక్తలను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, సర్పంచ్ మల్లాడి కవిత విజేందర్‌రెడ్డి, సంస్థ సేల్స్ అధికారి గడ్డె కృష్ణంరాజు, సందీప్, ఉపాధ్యాయ సిబ్బంది,పాల్గొన్నారు.

# చిన్నారులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

**చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త**



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో చిన్నారులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం ఆశీర్వదించారు. గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, దంపతుల కుమారులు సాత్విక్, రక్షిత్‌ల పంచకట్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

**చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త**



మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామంలో మృ తుడి కుటుంబాన్ని బిఆం ్ఎస్ నాయకులు శనివారం పరా మర్శించారు. గ్రామానికి చెం దిన సుంకరి పెద్ద సారయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందారు. ఈ మేరకు జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, బిఆర్ఎస్ మండల నాయకులు కంది కృష్ణచైతన్య, గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్యలు మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బషీర్, కందకట్ల సాంబయ్య, పింగిలి అశోక్‌రెడ్డి, పొలెపెల్లి రమేష్, మల్లయ్య, చిరంజీవి, సన్ని తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## రైతులు సంఘటిత వ్యవసాయం చేయాలి

**నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త**




రైతులు వ్యవసాయ శాఖలో సబ్సిడీలను పొందడం కోసం ఉమ్మడిగా ఉంటూ సంఘటిత వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉందని నాబార్డు ఏజిఎం చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని మాదన్నపేట గ్రామంలో ప్రతిభ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మిర్చి రైతుల అవగాహన సదస్సు స్థానిక సర్పంచ్ చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏజిఎం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సంఘాలుగా తయారై వ్యవసాయానికి కావాల్సిన పెట్టుబడులు, పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, చౌకగా లభించే విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు, కంపెనీల ద్వారా సబ్సిడీలు ఉంటాయని రైతులు సంఘాలుగా ఏర్పడి సమిష్టి వ్యవసాయాన్ని చేసుకోవాలన్నారు. డాట్ సీనియర్ సైంటిస్టు అనిల్‌కుమార్ మాట్లాడుతూ మిర్చి పంట సాగు చేసే రైతులు ఖరీఫ్ కాలానికి ముందే భూసార పరీక్షలు చేసుకోవాలని వేసవిలో లోతు దుక్కులు చేసి పురుగులను నివారించాలని కలుపు గడ్డి లేకుండా చేసి సహజ సిద్ధమైన ఎరువుల కోసం పచ్చిరొట్ట పంటలైన జీలుగ, పిల్లిపిసర, జనుము వేసి కూత దశలో భూమిలో కలియదున్నాలన్నారు. రసాయన మందులను అధికంగా వాడటం తగ్గించి సేంద్రియ పద్ధతులను అవలంభించాలన్నారు. ఎరువులు పురుగుమందులు అవసరం ఉన్నంత మేరకే తగిన మోతాదులో వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి నర్సిరెడ్డి, పైసెస్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ విజిష్ణ, రిటైర్డ్ అసిస్టెంట్ అగ్రికల్చరల్ డైరెక్టర్ పిల్లి సారంగం, ఉద్యానవన శాఖాధికారి జ్యోతి, ఏవో కృష్ణ, ఎఇవో మెండు అశోక్, ప్రతిభ సంస్థ అద్యక్షుడు గిరిగాని సుదర్శన్‌గౌడ్, రాజోజు రవీందర్, నాగెల్లి సారంగం, ఎం.వసంత, కుమారస్వామి తదిరతులు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త**



బీసీల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటి(జెఎసి) ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజ్ డిమాండ్ల సాధనకై సామూహిక నిరాహార దీక్షలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్‌తో పాటు బిఎస్పి పార్టీ నర్సంపేట నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ అధికార ప్రతినిదులు వెంకటేష్, చౌహాన్ అరుణ, క్విన్, నిరాహార దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన అనంతరం బీఎస్పీ పార్టీ వెంకటేష్ చౌహాన్ దీక్ష విరమించే సమయంలో దీక్ష చేపట్టిన వారితో పాటు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ బీఎస్పి పార్టీ బీసీలకు అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనాభా లెక్కల ప్రకారం బీసీ కుల గణన కార్యక్రమాన్ని చేపట్టి కులాల వారిగా వారి నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాభోయే ఎన్నికల్లో బముజన సమాజ్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఇప్పుడు ఉన్న 27 శాతం రిజర్వేషన్లను 50 శాతానికి పైగా పెంచుతామని అదే విధంగా రాష్ట్రంలో 70 అసెంబ్లీ స్థానాలకు బీసీలకు కేటాయించడం జరుగుతుందని దానిలో భాగంగానే 15 శాతం ఉన్న మదిరాజ్‌లకు 15 నుండి 18 అసెంబ్లీ సట్లు ఇస్తామని చెప్పారన్నారు. బీఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ణకుమార్ హామి ఇచ్చారని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సదాసీదాగా మండల సర్వ సభ్య సమావేశం

**ఏటూర్‌నాగారం,జనవరి 28, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం ఎంపీపీ అంతటి విజయ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు గైర్హాజర్ కావడంతో సమావేశం సాదాసీదాగా జరిగింది. అధికారుల గైర్హాజర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రతి సారి అధికారుల తీరు ఇలాగే ఉంటుందని మండి పడ్డారు. జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఎంపీపీ అంతంటి విజయ నాగరాజు మాట్లాడుతూ అబ్కారి శాఖ అధికారుల గైర్హాజర్‌పై అసహనం వ్యక్తం చేశారు. అబ్కారిశాఖ అధికారులు ప్రతి సమావేశానికి గైర్హాజర్ అవుతన్నారని, వారిపై చర్యల నిమిత్తం పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వైఎస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి మాట్లాడుతూ సమావేశానికి హాజరుకానప్పుడు ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. చిన్నబోయినపల్లి గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణం చేపట్టి మూడునెలలు కావొస్తుందని, ఫారెస్టు అధికారలు అట్టి భూమి ఫారెస్టు పరిధిలోకి వస్తుందని అడ్డుకోవడంతో నిర్మాణం అగి పోయిందని, ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా, అట్టి భూమి రెవెన్యూకి సంబంధించిందని తెలిపారని, ఫారెస్టు , రెవెన్యూ అదికారులు ఇట్టి సమస్యను పరిష్కరించి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టే చర్యలు



చేపట్టాలని కోరారు. అనంతరం ఏటూర్‌నాగారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి మాట్లాడుతూ మండలంలో గుడుంబా మద్యం, విచ్చలవిడిగా ఏరులై పారుతున్నా, అబ్కారిశాఖ అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి వరద ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, గోదావరి వరదలకు ఏటూర్‌నాగారంను సందర్శించిన సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించినా ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని, వెంటనే అధికారులు కోడి పుంజుల అంగండి స్థలాన్ని నిరుపేద వరద ముంపు బాధితులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భవ పథకం రూ. 5 వైద్యం నిమిత్తం లక్షలు కేటాయింపు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, కానీ రేషన్ కార్డు అప్ డేట్ కావడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే సంబంధిత అదికారులు రేషన్ కార్డులు అప్ డేట్ చేయాలని సూచించారు. అనంతరం ఎంపీటీసీలు సుమలత, శ్రీనివాస్,శ్రీలత, దేవేందర్‌లు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు గ్రామాలలో సరిగ్గా రావడంలేదని, వాటిపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ సదస్సులో భూ వివాదాల పరిష్కారం కోసం వెళితే రెవెన్యూ అధికారులు కోర్టులో పరిష్కారం చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. దీనిపై డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో ఏజెన్సీ ఏరియాలో ఉండటం వల్ల కోర్టు పరిధిలో పరిష్కారమవుతాయని తెలిపారు. ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో అంకుశ్ మాట్లాడుతూ 2018 -19లో ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పూర్తి చేసిన వారిని 44 మందిని గుర్తించామని, ఇట్టి వారికి నర్సరీ, కాంపోస్ ఎరువుల తయారీలో ప్రభుత్వం ప్రోత్సహిస్తూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంరం సీడీపీఓ హేమలత మాట్లాడుతూ ఎక్కెల గ్రామంలో కేర్ ఇండియా సహకారంతో అంగన్‌వాడీ కేంద్రం నందు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇటీవలే కేంద్ర ప్రభ్వుం ప్రవేశపెట్టిన నేషనల్ ఎ డ్యుకేషన్ ఫాలసీ ద్వారా ములుగు, అదిలాబాద్, అసీఫాబాద్ జిల్లాలో ప్రవేశపెట్టారనీ, ఈ ఫాలసీ విధానం ద్వారా పిల్లలకు వివిధ వీడియోల ద్వారా విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, ఎంపీటీసీ జాడి లక్ష్మినారాయణ, మల్లెల ధనలక్ష్మీ మూర్తి, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, చల్పాక ఎ ంపీటీసీ కోట నర్సింహులు, పర్వతాల భరత్, మండల కో ఆప్షన్ సభ్యులు ఖలీల్ ఖాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఏఎస్పీగా సంకీత్

**ఏటూర్‌నాగారం, జనవరి 28, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం నూనత ఏఎస్పీగా సిరిశెట్టి సంకీత్ శనివారం పథవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏఎస్పీగా విధులు అశోక్ కుమార్‌ను ఓఎస్‌డిగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో నూతన ఏఎస్పీగా సంకీత్ విధులలో చేరారు. 2020 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సంకీత్ గ్రేహౌన్స్‌లో అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవలే జరిగిన ఐపీఎస్ బధిలీలలో ప్రభుత్వం ఏటూర్‌నాగారం ఏఎస్పీగా ఉత్తర్వులు జారీ చేసింది.

# ఐటీడీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**ఏటూర్‌నాగారం, జనవరి 21, ప్రభాతవార్త:** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూర్‌నాగారం ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య, ఐటీడీఏ పీవో అంకిత్ ఆదేశానుశారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు వైటీసీ (యూత్ ట్రైనింగ్ సెంటర్) జాకారం నందు శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 ప్రైవేట్ కంపెనీలు పాల్గొన్నాయి.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు 784 మంది హాజరు కాగా, 399 మందిని వివిధ కంపెనీలకు ఎంపిక చేయడం జరిగిందని, ఎంపికైన అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగవకాశం కల్పింస్తామని, ఎంపికైన అభ్యరులకు వేతనాలు రూ. 15 నుంచి రూ. 35 వేల వరకు వారి వారి అర్హతలను బట్టి సంబంధిత కంపెనీల వారు నిర్ణయిస్తారని ఏపీవో వసంత రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో దేశీరామ్, ఏపీడీ శీనివాస్, డిప్యూటీ డీఈఓ సారయ్య, డిప్యూటీ ఎస్‌వో లాల్, డీపీఎం సతీష్, జేడీఎం కొండలరావు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏపీఎంలు, జేఆర్‌పీలు, ఐటీడీఏ ఉద్యోగులు, లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ సుధాకర్ మరియు వెంకట రంగారావు, వివిధ ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన ములుగు జెడ్పీ చైర్మన్

**ములుగు టౌన్, జనవరి 28, ప్రభాతవార్త** ములుగు జిల్లా ఎస్పీగా గౌస్ ఆలం, ఓఎస్డీ అశోక్ కుమార్‌లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఇరువురికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటూరునాగారం డివిజన్ అదనపు పోలీస్ సూపరింటెండెంట్‌గా



బాధ్యతలు చేపట్టి, ములుగు ఎస్పీగా రావడం సంతోషకరమన్నారు.నిత్యం ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజలకు సేవలందిస్తున్న పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఏటూరునాగారం ఆత్మకమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయరాం నాయక్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేష్, ఎంపీటీసీ ప్రభాకర్, ములుగు మండల యూత్ అధ్యక్షుడు బైకాని సాగర్ పాల్గొన్నారు.




## ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**ములుగు టౌన్, జనవరి 28, ప్రభాతవార్త** బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో బదిలీపై వెళుతున్న ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్పీ అత్యంత అరుదైన పాత్ర పోషించారని అన్నారు.మేడారం జాతరను విజయవంతమయ్యేలా చర్యలు చేపట్టి సఫలీకృతులయ్యారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఆత్మకమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య,నాయకులు కోగిల మహేష్,శీలం మధు, బైకాని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు కోతలపై విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా



**ఏటూర్‌నాగారం, జనవరి 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సొదారి రామయ్య ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిట మట రఘుల ఆధ్వర్యంలో విద్యుత్ కోతలు విధించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని శనివారం విద్యుత్‌శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటూర్‌నాగారం మండలంలో పది రోజులుగా త్రిపేజ్ విద్యుత్ సరఫరాలోర అంతరాయం ఏర్పడటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యుత్ ఏ సమయంలో వస్తుందో, ఏ సమయంలో పోతుందో తెలియక రైతులు ఇబ్బందులు పడుతన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ అధికారులు సమయ పాలన లేకుండా విద్యుత్ కోతలు విధించడం వల్ల రైతులు వేసుకున్నటువంటి మెర్చి, వరి పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యుత్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులుఎండి ఖలీల్ ఖాన్, పీఏఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, వావిలాల చిన్న ఎల్లయ్య, ముక్కెర లాలయ్య, కొండగొర్ల పోశయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, బండారు లక్కీ తదితరులు పాల్గొన్నారు.

# కేవలం 6నుండి 7గంటలే సరఫరా

**మంగపేట జనవరి28, ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్రంలో 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం గ్రామాలల్లో కనీసం త్రీఫేస్ కరెంట్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని, అదే విధంగా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఇస్తున్నామని తెలుపుతున్న ప్రభుత్వం రైతులను మాయ మాటలతో మభ్యపెడుతుందని రోజుకు వ్యవసాయానికి 6నుండి 7గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తున్నారని ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య విమర్శించారు.శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చౌళం వెంకటేశ్వర్లు ఆధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా సోమయ్య మాట్లాడారు. ములుగు జిల్లాలో ఎక్కువగా మిర్చి సాగు, వరి, ప్రత్తి, మొక్కజొన్న సాగు చేస్తున్నారని వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా చేయక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కనీసం వ్యవసాయానికి 12గంటల విద్యుత్ సరఫరా చేయక పోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రేమ కనిపిస్తుందని సోమయ్య విమర్శించారు. రెండు సార్లు రైతులకు వరాలు కురిపించి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నేటికీ పూర్తి స్థాయిలో రైతులకు ఋణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదయతుల్లా, సీనియర్ నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, పోడెం నాగేష్, ఎట్టి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ హెల్త్ సిటీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి హరీష్‌రావు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: వరంగల్ హెల్త్ సిటి నిర్మాణ పనులను ఆర్థిక, వైద్యరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెల్త్ సిటీ నిర్మాణం పరిశీలించాము. వరంగల్‌తో పాటు ఇతర తెలంగాణ ప్రజల కోసం కార్పొరేట్ స్థాయి వైద్యం అందిచేందుకు గాను సీఎం కేసీఆర్ రెండువేల పడకల ఆసుపత్రికి శ్రీకారం చుట్టారు. నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయన్నారు. 2023 చివరి నాటికి భవనం నిర్మాణం అవుతుందన్నారు. దసరా నాటికి పూర్తయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బి, ఏజెన్సీ, వైద్యారోగ్యశాఖాధికారులను ఆదేశించారు. రాత్రి పగలు కష్టపడాలన్నారు. మొత్తం 16.50లక్షల ఎస్ఎఫ్‌టిలో 24 అంతస్తుల నిర్మాణం జరుగుతుందన్నారు. వరంగల్ హెల్త్‌సిటి చారిత్రాత్మక భవనం రాష్ట్రానికే కాదు దేశంలోనే అత్యుత్తమ వైద్య సేవలు ఇక్కడ అవదబోతున్నాయన్నారు. 216 ఎకరాల్లో ఈ హెల్త్ సిటి రూపు దిద్దుకుంటుందన్నారు. అవయవ మార్పిడి ఆరేషన్లు కూడా వరంగల్‌లో అందుబాటులోకి రాబోతున్నాయన్నారు. హైదరాబాదన తర్వాత వరంగల్‌ను అంతగా అభివృద్ధి చేయాలని సీఎం భావిస్తున్నారన్నారు. రాజకీయాల కోసం కొందరు విమర్శలు చేస్తారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా విమర్శలు చేశారు విమర్శలు చేసినోల్లే ఇవాల నోరెళ్ల బెడుతున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు.. అనే వారు ఇప్పుడు నేను పోత బిడ్డో సర్కారు దావఖానకు అంటున్నారు. ఎంబిబిఎస్ సీట్లలో తెలంగాణ నెంబర్ వన్ పొజీషన్‌లో ఉంది. పీజీ సీట్లలో రెండో స్థానంలో ఉంది. మెడికల్ చదువుల కోసం మన పిల్లలు ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కృషి చేస్తున్నాం. సమాఖ్య రాష్ట్రంలో మెడికల్ విద్యలో వెనుకబడ్డాం. తెలంగాణలో మంచి పథకాలు అమలు చేస్తున్నారని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నేతలు చెబుతున్నారు. ఢిల్లీలో పంజాబ్‌లో కంటి వెలుగు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపనేని నరేందర్, నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, కలెక్టర్లు గోపి, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నిర్మాణం సంస్థ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలు చదువులో ముందుండాలి

### జిల్లా అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి

మహబూబాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: సమాజంలో పిల్లలు చదువులో ముందుండి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని జిల్లా అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దైవకృప వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దైవకృప అనాధాశ్రమాన్ని సందర్శించి అందులో నివసిస్తున్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు ఎలాంటి దురాలోచనలు చేయకుండా చదువుపై దృష్టి సారించి అనుకున్న లక్ష్యాన్ని చేరగలిగితే భవిష్యత్తు బాగుంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో దైవకృప వెల్ఫేర్ సొసైటీ అధినేత బానోత్ లోకేష్, న్యాయవాది కొండాబత్తుల యాదగిరి, సొసైటీ సిబ్బంది, పోలీస్ సిబ్బది, తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ షాపులు ఆకస్మిక తనిఖీచేసిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్






జనగామ టౌన్, జనవరి28 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు టెస్ట్ పర్చేజ్, మారువేశంలో మందులు కొనుగోలు చేసి తనిఖీలు నిర్వహించినట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎ.బాలకృష్ణ తెలిపారు. జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్, బస్‌స్టేషనన, నెహ్రూపార్కు తదితర ప్రదేశాలలో సుమారు 30మెడికల్ షాపులను మారువేశంలో తనిఖీలు నిర్వహించి దగ్గుటానిక్, నిద్రమాత్రల రూపంలో అమ్ముతున్న నిషేధిత మందులు ట్రాక్సెస్, ట్రాలోడాల్ డ్రగ్స్‌ను గుర్తించామని, వారిపై ఔషధ నియంత్రన చట్టం 65, విత్ 18ఎ6 ప్రకారం షోకాజ్ నోటీసులు, కేసులు నమోదు చేశామన్నారు. పట్టుబడిన డ్రగ్స్‌ను పరీక్షల నిమిత్తం సీల్‌చేసి భద్రపరిచినట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. జిల్లాలో నిషేధిత డ్రగ్స్ మందులు అమ్మినా కొనుగోలు చేసినా మెడికల్ షాపులలో అధిక ధరలకు అమ్మినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, ఎలాంటి సమాచారం ఉన్నా తమకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

## గెలుపు ఓటమి ముఖ్యం కాదు, క్రీడల్లో పాల్గొనటం ప్రధానం



భూపాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త గెలుపు, ఓటమి ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొనటం ప్రధానమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జే సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలోని మిని పంక్షన్ హాల్‌లో ఓపెన్ షటిల్ బాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులలో ఉత్సాహంను నింపటం కోసం వారితో కలసి షటిల్ ఆడారు. రెండు రోజుల పాటు ఈ ఆటలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్య పరిరక్షణకు తోడ్పాడు అందిస్తాయని, క్రీడలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. యువత క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ రాజిరెడ్డి, డాక్టర్లు కేఎస్ కిరణ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ భరత్‌రెడ్డి, ఎస్ఐ ప్రశాంత్ వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి వైద్ధ్యుల సమస్యలు పరిస్కరిస్తా



### ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 28: మండల కేంద్రంలోని ఆర్ఎంపి, పిఎంపి గ్రామాల వైధ్యులు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంపి, పిఎంపి గ్రామాల వైధ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిర్మితం అవుతున్న ఆర్ఎంపి, పిఎంపి గ్రామాల వైధ్యుల కమ్యూనిటి హాల్‌ను ఈనెల 31న రాష్ట్ర ఐటి పురపాలక మంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావుతో ప్రారంభించి అందిస్తానని అన్నారు. ఈ నెల 30న జమ్మికుంటలో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అనంతరం ఆర్ఎంపి, పిఎంపి గ్రామాల వైధ్యుల బృందంచే పాడి కౌశిక్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ గ్రామ సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పేరాల సంపత్ రావు, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యాక్షురాలు మౌటం శైలజ అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, కమలాపూర్ గ్రామీన వైధ్యుల సంఘం అధ్యక్షుడు నాగపూరి రవిందర్ గౌడ్, కార్యదర్శి రావుల మల్లేశం, కోశాదికారి ఆరేటి హన్మంతు, మీడియా కన్వీనర్ కూనూరి రంజిత్ కుమార్ గౌడ్, రాజి రెడ్డి, పబ్బు సాంబయ్య, సారంగం, మంగట్ల సత్యం, గౌరీ శంకర్, మల్లేశం, మల్లిఖార్జున్, చేరాల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల ప్రకారం భవనాలు నిర్మించుకోవాలి

### జిల్లా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్, ఆర్డీవో మధుమోహన్

జనగామ టౌన్, జనవరి28 ప్రభాతవార్త : ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాల అనుమతులు తీసుకుని అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలు, కట్టడాలను శనివారం జనగామ పట్టణంలోని కలెక్టరేట్ ఎదురుగా బతుకమ్మ కుంట, ప్రెస్టన్‌కాలనీలలో కూల్చివేతలు చేపట్టామన్నారు. ఈసందర్భంగా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్ సిహెచ్.మధుమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలు అనుమతులు తీసుకుని అనుమతులకు లోబడకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుని కూల్చివేతలు చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఇప్పటికే పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. శనివారం జరిగిన కూల్చివేతల్లో జిల్లా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్ సిహెచ్.మధుమోహన్, జిల్లా కమిటీ సభ్యులు, ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, ఆర్ అండ్ బి డీఈ, జిల్లా ఫైర్ అధికారి సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## నియోజకవర్గ కోఆర్డినేటర్‌కు పరామర్శ

చిల్పూర్, జనవరి28 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి ఇటీవల ఆరోగ్యం బాగుండకపోవడంతో కొన్నిరోజుల క్రితం ఆస్పత్రినుంచి ఇంటికి వచ్చారని తెలుసుకుని కిష్టాజి గూడెం సర్పంచ్ పుట్ట అంజని రవీందర్‌రెడ్డి శనివారం మనోజ్‌రెడ్డి స్వగృహానికి వెళ్లి ఆరోగ్యసమస్యలు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.



# మోసపూరిత ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు

**రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీలకు పంగ నామం పెట్టింది**

**భూకబ్జాదారులు అందరూ అధికార పార్టీ కార్పోరేటర్లు. నాయకులే**

**రాష్ట్రం అప్పు ఎంతో ఆదాయం ఎంతో ప్రజలకు చెప్పాలి**

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు మార్తినేని ధర్మారావు**



**మామునూర్ ప్రభాతవార్త జనవరి28:** రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలనకు బీటల వాడనుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. నగరంలోని 43వ డివిజన్‌లో శనివారం జిల్లా కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్. వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబులతో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్నా రాష్ట్ర ప్రజలను అప్పులపాలు చేయడం తప్పా చేసిందేమి లేదని అన్నారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మోసం చేసిందని రైతులను పట్టిచ్చుకునే పరిస్థితిలో లేదని ఉచిత కరెంట్ ఊసే లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న 27మండి ఎమ్మెల్యేలు కాంట్రాక్టర్లే నని మిగతా వారు భూకబ్జా దారులే నిని అన్నారు. బంగారు తెలంగాణ చేస్తానని రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రాన్ని చేశారని ఇది తెలంగాణ ప్రజలు మేధావులు కవులు కళాకారులు సామాజిక వేత్తలు ఆలోచించాలని అన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిది బండి సాంబయ్య యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షుడు మల్లాడి తిరుపతి రెడ్డి, మంహాంకాళి సికింద్రాబాద్ జిల్లా ఇంచార్జి బన్న ప్రభాకర్, రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, 44వ డివిజన్ కార్పోరేటర్ జలగం అనిత రంజిత్, కిశోర్, శ్రీరాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# వాగ్దేవి ఇంజనీరింగ్
## కళాశాలలో గ్రాడ్యేషన్ వేడుకలు

**హజరైన ఇన్ఫోసిస్ కంపెని ప్రోగ్రామ్ మెనేజర్ వీలమల్ల శ్రీధర్**

**మామునూర్ ప్రభాతవార్త జనవరి28:** వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యేషన్ వేడుకలు స్తానిక మహాలక్ష్మి గార్డెన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఇన్ఫోసిస్ కంపెని ప్రోగ్రామ్ మెనేజర్ వీరమల్ల శ్రీధర్ మఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విధ్యార్తులకు అవకాశాలు వెన్నంటే ఉంటాయని వాటికి అనుగునంగా జీవితాన్ని మలుచు కోవాలని అన్నారు. విధ్యార్థులు ఉపాదికోసం కాకుండా బోధకులు నేర్పే విషయలు కాకుండా వ్యక్తి గతంగా నేర్చుకుని ఇతకులకు బోదించే స్థాయికి ఎదగాలని అన్నారు. కళాశాల చైర్మన్ దేవెందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యేషన్ డే సంధర్బంగా ప్రతి విధ్యార్థి జీవితంలో మరిచి పోలేని రోజని విధ్యార్థులు సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. ప్రతిభ కలిగిన 859 మండి విధ్యార్థులకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి సంస్థల అధినేత చందుపట్ల దేవేందర్ రెడ్డి, డైరెక్టర్ డా.వాహిని దేవి, డా.వాణి దేవి, ప్రిన్సిపాల్స్ డా.ప్రకాష్, డా.ప్రకాశ్ రావు, వైస్ ప్రిన్సిపాల్ డా.తిరుపతి రావు, డీన్ ఆఫ్ అడ్మిన్‌స్ట్రేషన్ అండ్ కన్వీనర్ డా.శశిధర్ కో కన్వీనర్ సంతోష్, తదితర అద్యాపకులు విధ్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి కార్యదర్శుల శిక్షణా శిభిరాలను జయప్రదం చేయండి



**సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 28:** జిల్లా కేంద్రంలో ఈ నెల ఫిబ్రవరి 4న నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యదర్శుల శిక్షణా శిభిరాలను జయప్రదం చేయాలని ఈ సమావేశాలకు సిపిఐ రాష్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కల్ల పల్లి శ్రీనివాసరావులు పాల్గొంటారని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానకి స్వాతంత్ర్యం వచ్చి లనేక దశాబ్దాల అవుతున్న పేదవారికి నిలువ నేడ లేకుండా ఉన్నారని వైద్య విధ్యా ఉపాది మార్గాలు పరిశ్రమలు లేక దారిద్ర్య దిగువ రేఖకు కోట్ల మంది ప్రజలు దుర్బర జీవితం జీవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే ఎయిర్వేస్ తదితర రంగాలను ప్రవైవేటీకరణ చేయడానకి కుట్ర పన్నుతుందని ఆన్నారు. మరో పక్క కార్పోరేట్ రంగాలకు లక్షల కోట్ల రూపాయల రాయితీల పేరుతో దారా దత్తం చేస్తుందని అన్నారు. పెట్రోల్ గ్యాస్ డీజిల్ నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థులకు గట్టుమల్లు ఫౌండేషన్ చేయూత



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 28:** మామునూర్ క్యాంపు పాఠశాలలో చదువుతున్న పదో తరగలి విధ్యార్థులకు అరూరి గట్టుమల్లు షౌండేషన్ ద్వారా అన్నిరకాల సహాయ సహాకారాలు అందిస్తున్నామని అన్నారు. క్యాంప కార్యాలయంలో చదువుతున్న 53 మంది విద్యార్థులకు ఉదయం సాయంకాలం ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేస్తున్నామని ఆ సమచంలో విధ్యార్థులకు టి టిఫిన్ స్నాక్స్ కోసం స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ ద్వారా క్యాంప్ ప్రధానోపాధ్యాయులు శ్రీనిధి శర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కావటి సారయ్య, కర్ణాటక స్వామి, ఈద ప్రభాకర్, తదితర క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# గట్టు మల్లన్న జాతర వేలంపాట నిర్వహన

**వేలేరు ప్రభాతవార్త జనవరి 28:**



మండల కేంద్రంలోని శ్రీ గట్టు మల్లన్న జాతర వేలంపాట నిర్వహన కార్యక్రమాన్ని దేవాలయంలో శనివారం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా జరగనున్న జాతరను పరశ్కరించుకుని క్రయ వక్రయాల షాపులు. పార్కింగ్, పూజా సామాగ్రి తదితర వాటికి వేలం నిర్వహించినలట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర రావు తెలిపారు. కొబ్బరికాయలు పూజా సామాగ్రి టెండరు 85,000, లడ్డూ ప్రసాదం 30,000, తలనీలాలు 23,000, కొబ్బరి ముక్కల సేకరన 7000లుగా వ్యాపారులు వేలం పాటలో పాడుకున్నారని తెలిపారు. ఆలయానికి మొత్తం ఆదాయం 1.45లక్షలు వచ్చిందని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 41వేలు ఎక్కువ ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వినయ్ శర్మ, మహేశ్ శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


# వరంగల్ వార్త

# వేరుశెనగ పంటపై క్షేత్రదినోత్సవం



**మామునూర్ ప్రభాతవార్త జనవరి28:** కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ ప్రధాన శాస్త్రవేత్త డా.రాజన్న ఆధ్దర్యంలో వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో వేరుశెనగ పంటలో క్షేత్ర దినోత్సవ కార్యక్రమానిక ముఖ్య అతిదిగా పివి నర్సింహారావు వెటర్నరి యూనివర్సిటి విస్తరన అధికారి డా.రాజెందర్ పాలొగన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ బారతదేశం నూనె గింజెల పంటలలో నాలుగవ స్థానంలోఉండని నూనె గింజెల పంటలకు అనుగునంగా జాతీయ ఆహార భద్రతలో భాగంగా వేరుశెనగ పంటపై ప్రత్యేక క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. కెవికె ధ్రాన శాస్త్రవేత్త మాట్లాడుతూ వేరుశెనగ పంటకు అధిక గిరాకి ఉందని వేరుశెనగ పంటను నూనె కొరకే కాకుండా పశువుల పోషనకు మాంస కృత్తులకు, పశువుల దనాకు ఉపయోగించు కుంటారని తెలిపారు. రైతు సోదరులు వేరు శెనగను విక్రయించే మందు తేమ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.సౌమ్య, డా.రాజు, స్థానికి రైతులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సతీష్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 28:** మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొంకూరి సధాకర్ కుమారుని వివాహానికి హజరై నూతన వధూవరులను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తంగెడ నగేశ్, రవిందర్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షడు సమ్మయ్య గౌడ్, హుస్నాబాద్ మార్కెట్ కమిటి సభ్యులు మహెందర్, గొల్ల మహెందర్, వెంకటేశ్ యాదవ్, తదితర పాయకులు పాల్గొన్నారు.

# పారామిలిటిటరీ జవాను కుటుంబానికి ఆర్ధికసాయం

**కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 28:** మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన బండి బాబురావు కుమారుడు బండి నరేశ్ ఇటీవల యూపిలోని కాన్పూర్‌లో సిఐఎస్ఎఫ్ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 19న బస్సు ప్రమదంలో దర్మరణం చెందడంతో వారి కుటుభం ఆర్ధిక సంక్షభంలో కూరుకు పోవడమే కాకుండా మృతుని తండ్రికి తోడపుట్టిన సోదరునికి పక్షవాతం ఉండడం తీరని లోటుగా మారింది. వారి కుటుంబానికి సెంట్రల్ ఆర్మీ పోలీస్ ఫోర్స్ జవాన్లు లక్షా ఇరువై లేల ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్మీ పోలీస్ ఫోర్స్ జవాన్లు బి.సధాకర్ రాథోడ్, వైనాల రమేశ్, ఎలిగేటి శ్రీనివాస్, కొడిపాక కిరణ్, జనగాం రాజు, బండి ప్రీణ్. వంగరి రాజేశ్, మహెందర్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ కాంగ్రెస్ సన్నాసులను నిలదీయండి

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**



**బచ్చన్నపేట, జనవరి28 ప్రభాతవార్త :** అభివృద్ధి చూసి ఓర్వలేని బీజేపీ, కాంగ్రెస్ సన్నాసులను నిలదీయండి అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలకేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ వినయలత సమక్షంలో ఎంపీపీ నాగజ్యోతి అధ్యక్షతన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 60మంది ఆడపడుచులకు గాను కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందనానరు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అందచేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేని బీజేపీ, కాంగ్రెస్ సన్నాసులను నిలదీయండి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లారైతుబంధు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడినడ, జడ్పీవైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దూదల కనకయ్యగౌడ్, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్ ఆయా గ్రామసర్పంచ్‌లు మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, మధుకృష్ణ, వేముల వెంకట్‌గౌడ్, మేకల కవితరాజు, ఎంపీటీసీలు, కరుణాల, వేణుగోపాల్, మామిడి అరుణ, ఐలయ్య, గుర్రాల లలిత, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికోసం దాతల కృషి




**బచ్చన్నపేట, జనవరి28 ప్రభాతవార్త :** దాతల సహాయంతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని గ్రామ సుంకె లక్ష్మీ కనకయ్య అన్నారు. శనివారం మండలంలోని రామచంద్రాపూర్ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులకు కోరిక మేరకు విద్యార్థులందరికి గాను తదా సోమశేఖర్‌రెడ్డి స్పోర్ట్స్ యూనిఫామ్ లను అందచేశారు. ఇంతకుముందు ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 20వేల విలువగల జిరాక్స్ మిషన్‌ను అందించారన్నారు. ఈసందర్భంగా సహాయపడిన పూర్వ విద్యార్థులకు, విద్యార్థులందరికి స్పోర్ట్స్ యూనిఫాంలను అందచేసిన బొందుగుల శేఖర్‌రెడ్డికి పాఠవాల ఉపాధ్యాయుల నుంచి పేరెంట్స్ కమిటీ నుంచి ప్రద్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్యామోహన్, ఉపాధ్యాయులు ఐలయ్య, ఉషారాణి, గ్రామస్థులు, భూపాల్‌రెడ్డి, నర్సింహులు, రాజయ్య, బాలరాజు పాల్గొన్నారు.

# కుల ఆదాయ సర్టిఫికెట్లు అందించాలి



**జనగామ, జనవరి28 ప్రభాతవార్త :** విద్యార్థులందరికి కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సమయానికి అందించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో జనగామ తహసీల్దార్ రవీందర్‌కు శనివారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్ మాట్లాడుతూ జనగామలో ఉన్నటువంటి విద్యార్థులు స్కాలర్‌షిప్ దరఖాస్తు చేసుకోవడానికి కులము, ఆదాయ సర్టిఫికెట్లు సరైన సమయంలో రానికారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్కాలర్‌షిప్ దరఖాస్తు చివరి తేది ఈనెల 30వ తేదీన ఉన్నందున దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికి కులము, ఆదాయ సర్టిఫికెట్లను త్వరగా అందించాలని తహసీల్దార్ రవీందర్‌ను కోరారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ సరైన సమయంలోనే సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తిచేస్తామని, ఇప్పటివరకు చాలామంది విద్యార్థులకు సర్టిఫికెట్లను అందచేసినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థులకు కూడా త్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట హృతిక్‌సాయి, జనగామ ఉపాధ్యక్షులు కరాననకర్ పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి28 ప్రభాతవార్త :** అనాథల హరిగోస దీక్షను విజయవంతం చేయడానికి ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ఈనెల 30న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జి చాడ ఏలియామాదిగ, జిల్లా నాయకులు నలిమేల నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. డివిజన్‌కేంద్రంలో ఎంఎస్‌పీ కో ఇన్‌చార్జి గోవిందు ఇసాక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యంగా రాజ్యాంగం అమలై 74సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వాలు మారుతున్నా అనాథల బతుకులు మారకపోవడం సిగ్గుచేటన్నారు. అనాథ పిల్లలను ఆదుకోవల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. రాష్ట్రంలో ఇక అనాథలే ఉండకూడదని వారి బాగోగులు ప్రభుత్వమే చూసుకుంటుందని మాట్లాడిన సీఎం మాటలు నేటికి అమలు కాలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేకంగా వారికి న్యాయం చేయాలని కోరారు. సీఎం సనపందించాలనే తలంపుతో అనాథల హరిగోశ దీక్ష కార్యక్రమాన్ని హైదరాబాద్ ఇంద్రపార్కులో ఈనెల 30తేదీన నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ నాయకులు గుర్రం నవీన్, కాంగ్రెస్ మండల నాయకులు బాణాల రమేష్, సీపీఎం నాయకులు గుర్రం వెంకటనర్సు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు పరుశరాజు, ముదిరాజ్, గుర్రం శ్రీను, రాజు, కుమారస్వామి, సింగపురం రాజు పాల్గొన్నారు.

## కూనూరు పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు



**జఫర్‌గఢ్, జనవరి28 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి వారిచే నిర్వహించబడుతున్న హన్మకొండలోని రీజినల్ సైన్స్ సెంటర్ కూనూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ గణిత దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మాథమెటిక్స్ డే నిర్వహించారు. పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులకు భవిష్యత్‌లో ఉపయోగపడేలా ఆర్‌డి.శర్మ, ఆర్‌ఎస్.అగర్వాల్ గణిత పుస్తకాలను బహుమతులుగా అందచేశారు. టీఎస్ కాస్ట్ ప్రతినిధులు సాయిని అశోక్‌కుమార్, కీర్తి వివేక్‌లు పాఠశాల గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవి, వేణుగోపాల్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ ఎల్లాచారి, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, చంద్రమోహన్, గిరిజ, ప్రభాకర్, స్వరూపరాణి, అనిల్, విజయశ్రీ, సిరాజ్, ఉమా పాల్గొన్నారు.




## మంత్రి హరీష్‌రావుకు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి28 ప్రభాతవార్త :** పర్వతగిరి మండలకేంద్రంలో జరుగుతున్న శ్రీపర్వతాల శివాలయం పునఃప్రతిష్ఠ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ నుంచి పర్వతగిరి వెళ్లుతున్న రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖమంత్రి హరీష్‌రావును జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ జాతీయ రహదారిపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఘనంగా స్వాగతంపలికారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, చిల్పూర్ గుట్ట బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, జఫర్‌గఢ్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు మాచర్ల గణేష్, పల్లెపాటి జయపాల్‌రెడ్డి, వారాల రమేష్, మార్కెట్ డైరెక్టర్లు చల్లారపు శ్యామ్‌సుందర్, పెంతల రాజ్‌కుమార్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి



**పాలకుర్తి, జనవరి28 ప్రభాతవార్త :** గొర్రెలు మేకల పెంపకం దారులు ప్రభుత్వం అందించే పథకాలను, మందులను వినియోగించుకోవాలని సంఘం జిల్లా సలహాదారు విస్నూర్ సర్పంచ్ నకీర్త యాయ్య, మండల పశువైద్యాధికారి శశాంక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పశువైద్య శాలలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘం మండల కార్యదర్శి జిట్టబోయిన రమేష్ అధ్యక్షతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గొర్రెలకాపరులు ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్యాలెండర్ గొల్లకురుమల ఐక్యతకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో గొల్ల సత్యేంద్ర సోమన్న, సంఘం మండల ఉపాధ్యక్షుడు శీల లింగన్న, పాలకుర్తి, దర్దెపల్లి సొసైటీ చైర్మన్‌లు కొంగరి ఐలోని, బెల్లి లింగన్న, నాయకులు బెల్లి యుగంధర్, సుధాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మల్కాపూర్ జడ్పీస్కూల్‌లో ఆధార్ నమోదు కేంద్రం

**చిల్పూర్, జనవరి28 ప్రభాతవార్త :** విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని మల్కాపూర్ జడ్పీహెచ్ఎస్ లో ఆధార్ నమోదుకేంద్రాన్ని ప్రారంభించారు. ఈయొక్క ఆధార్‌నమోదు కేంద్రాన్ని చిల్పూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు బయోమెట్రిక్ అప్డేట్ చేయడం కొరకు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈఅవకాశాన్ని ప్రతీ ఒక్క విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ జిల్లా కోఆర్డినేటర్ తేజావత్ మోహన్ పిలుపునిచ్చారు. ఈయొక్క కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సంజీవరావు, కిషన్‌రెడ్డి, చంద్రమోహన్, రుద్రమదేవి ఉమా, ఆధార్ ఆపరేటర్ శ్రీపతి మహేష్‌గౌడ్, యాకన్న, రమేష్, సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

## -ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు



కాటారం, జనవరి 28, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల పడకంటి అంజలి -ప్రకాష్ ఇంటి వద్ద శనివారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి ఇంటి వద్ద చెరువు పుట్టలను ఏర్పాటు చేసుకొని కట్ట మీద గారెలు పెట్ట క్రింద బూరెలు నోములు నోముకోవడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా వైశ్య కులస్థులు మద్ది నీరజ, మద్ది శ్రీదేవి, చిట్టూరి శ్రీజ, చిట్టూరి లత నోములు నోముకున్నట్లు తెలిపారు. మహిళలు అందరూ కలసి పసుపు బొట్టు, నోములు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నట్లు తెలిపారు. ఇలా అందరూ కలసి సామూహికంగా నోములు నోముకున్నందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ అంజలి-ప్రకాష్ దంపతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు అనంతుల అరుణా దేవి, పవిత్రం నిర్మల, చంద శోభారాణి, బీరెల్లి పావని, భీమారపు పద్మ తదితరులు పాల్గొన్నారు.




# లక్ష ఖాతాలు ఓపెన్ చేయడమే లక్ష్యం

## -నేడు పోస్టాఫీసులు పని చేస్తాయి

## -పోస్టల్ ఎస్‌పి వై.వెంకటేశ్వర్లు

కాటారం, జనవరి 28, ప్రభాతవార్త



కొత్త వడ్డీ రేట్లతో లక్ష ఖాతాలను తెరువడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సెలవు రోజు ఆదివారం కూడా అన్ని పోస్టాఫీసులు తెరచే ఉంటాయని కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ వై.వెంకటేశ్వర్లు ప్రకనటలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కొత్త వడ్డీ రేట్లను ప్రజలకు వర్తింపజేయాలనే సంకల్పంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని పోస్టాఫీసులు ఆదివారం తెరచే ఉంటాయని, ఆర్థిక చేయూతనిచ్చే వివిధ పథకాలలో ప్రజలు చేరాలని, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేవలం వివిధ ఖాతాలను తెరవడం కోసమే ఆదివారం పోస్టాఫీసులు ఓపెన్ చేస్తున్నామని, ఇతర కార్యకలాపాలేవి కొనసాగవని, ఈవిషయం ప్రజలు గమనించాలని పోస్టల్ ఎస్‌పి వెంకటేశ్వర్లు ప్రకటనలో కోరారు.

# నర్సరీలో వంద శాతం విత్తనాలు మొలకెత్తే విధంగా చూడాలి

## -కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు



కాటారం, జనవరి 28, ప్రభాతవార్త

కాటారం మండల పరిధిలోని ఆదివారంపేట గ్రామంలో ఏపిఓ ఎన్.వెంకన్నతో కలిసి నర్సరీ, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లను శనివారం తనిఖీ చేసినట్లు కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. ఈసందర్భంగా నర్సరీలో విత్తనాలు నాటి 10రోజులు దాటినా దాదాపు 30శాతం మాత్రమే మొలకెత్తినందున మరొక రెండు రోజులు చూసి వేరే మంచి విత్తనాలు నాటాలని, ఉదయం సాయంత్రం నీళ్ల పట్టించాలని కార్యదర్శి, వాచర్‌కి సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలకు వెళ్లి హాజరు శాతం తక్కువగా ఉన్నట్లు గమనించి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు ప్రతి రోజూ పాఠశాలకు వచ్చేలా చూడాలని ప్రధానోపాధ్యాయునికి చెప్పారు. అంగన్‌వాడీ సెంటర్‌లో పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో ఆయాను వెంటనే పరిసరాలు శుభ్రంగా చేయాలని చెప్పినట్లు తెలిపారు. వారివెంట ఏపిఓ ఎన్.వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

# తహశీల్దార్‌ను సన్మానించిన బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు సుజాత

కాటారం, జనవరి 28, ప్రభాతవార్త



కాటారం మండల నూతన తహశీల్దార్‌గా లక్కాకుల జివాక్‌ర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టగా వారిని బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షు రాలు డా.అలుబాక సుజాత శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా తహశీల్దార్‌ను శాలు వాతో ఘనంగా సన్మానించారు. అన్ని వర్గాల ప్రజలకు, భూసంబంధిత సమస్యలపై వస్తున్న వారికి న్యాయపరంగా సమస్యలను పరిష్కరించాలని వారు తహశీల్దార్‌ను కోరినట్లు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే దేశం అభివృద్ధి



నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త

పల్లె సీమలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలని ప్రతి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలో వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, సర్పంచ్ మల్లాడి కవిత విజేందర్‌రెడ్డి అధ్యక్షతన 40లక్షల రూపాయల నిధులతో ఇటీవల మంజూరి అయిన సీసీ అంతర్గత సీసీ రోడ్డు పనులను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చుకోవడమే ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఇందులో భాగంగానే నర్సంపేట నియోజకవర్గానికి 150 కోట్ల రూపాయల అభివృద్ధికి సంబందించిన నిధులను మంజూరి చేయించడం జరిగిందన్నారు. మరో రెండు, మూడు నెలల్లో ప్రతి గ్రామంలో నూటికి నూరు శాతం పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డలతో పాటు మరిన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామి ఇచ్చారు. వీరి వెంట ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన రెడ్డి, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, స్థానికులు సాంబరెడ్డి, సూరయ్య, శివాజి, రాజు, సొసైటి డైరెక్టర్ మంద రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బైగాని శివకోటి, జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పాలెపు రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు ఊరటి అమరేందర్, లావుడ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హోమియో వైద్య శిబిరం



మొగుళ్లపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

మండలంలోని పిడిసిల్ల గ్రామంలో సిఎస్ఐ హోమియోపతి హస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈవైద్య శిభిరాన్ని గ్రామ సర్పంచ్ నైనకాంటి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..హోమియో వైద్యంలో పలు రకాల వ్యాధులకు చికిత్సలు ఉన్నాయన్నారు. హోమియో వైద్యం ప్రాచీన వైద్యం అని, వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య శిభిరంలో వైద్యుడు డా.బాబు కేటి, సి.ఎస్.ఐ మిషనరీ ప్రధాన పాస్టర్ రెవ.జెఎస్ మాథ్యూ, సిబ్బంది శైలజ, విజేందర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖాధికారులతో ఎమ్మెల్యే పెద్ది సమీక్ష

నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త



విద్యుత్ శాఖాధికారులతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ఐదు రోజుల నుండి నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా వరి యాసంగి, నాట్లు వేసే తరుణం ఆసన్నమైన సందర్భంగా పవర్ వివరీతమైన డిమాండ్ వలన సప్లేలో కొన్ని సాంకేతిక సమస్యలు వస్తున్నా యని రైతులు ఎమ్మెల్యేకి విన్నవించడంతో వెంటనే అప్రమత్తమైన నేడు సంబంధిత అధికారులచే సమీక్షా నిర్వహించి సమస్యలతు తలెత్తడానికి గల కారణాలు అడిగి తెలుసు కున్నారు. పంటలు వేసిన మొదటి నుండి సాగు పూర్తయ్యే వరకు విద్యుత్ ప్రసారంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని గతంలో ఇలాంటి ఇబ్బందులు ఎదరవ్వడంతో వాటి పరిష్కారం కోసం అనేక చోట్ల సబ్ స్టేషన్‌ను మంజూరు చేయించి విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా చూశామని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల ఎదురైన సమస్యలను విద్యుత్ శాఖ సీఎండితో మాట్లాడామని మరో రెండు మూడు రోజుల్లో సమస్యలను పూర్తి స్థాయిలో నియంత్రిస్తామని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో విద్యుత్ సప్లేలో ఎలాంటి అవాంతరాలు చోటుచేసుకోకుండా రైతులకు నాణ్యమైన కరెంటు అదేవిధంగా చూడాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఎన్ సదానందం, ఏడీఈలు అమ్రూ నాయక్, చలపతిరావు, ఏఇలు శ్రీధర్, ఐలయ్య పాల్గొన్నారు.

# మూడవ రోజు కొనసాగిన గండ్ర సత్తన్న యాత్ర

**భూపాలపల్లిరూరల్, జనవరి 28, ప్రభాతవార్త**

హాత్‌సే హాత్ జోడో యాత్ర భూపాలపల్లి మండలంలో మూడవ రోజు కొనసాగింది. జోడో యాత్రలో భాగంగా భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు మండలంలోని గొర్లవీడు, తండా, వజినపల్లి, కొత్తపల్లి, నేరేడుపల్లి, కొంపల్లి గ్రామాల్లో సాగింది. కరపత్రాలు పంచుతూ యాత్ర చేపట్టిన జీఎస్సార్ పలు గ్రామాల్లో పార్టీ జండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి మండల పార్టీ అద్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య అద్యక్షత వహించగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. ఈ కార్య క్రమంలో నాయకులు బుర్ర కోము రయ్య, అంబాల శ్రీనివాస్,



తిరుపతిరెడ్డి, తోట రంజిత్, మహేందర్, రాంనేని రవీందర్, బండి తిరుపతి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరపత్రాల విడుదల

**భూపాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త**

తెలంగాణ ఆదివాసీ విద్యార్ధి సంఘం రాష్ట్ర రెండవ మహాసభలకు సంబందించిన కం పత్రాలను శనివారం విడుదల చేశారు. పట్టణం లోని ఎస్ఎంహెచ్ బాయ్స్ హాస్టల్‌లో నిర్వ హించిన కార్యక్రమంలో కరపత్రాలను తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ఆద్వర్యంలో ఆవిష్కరించారు. మహా



సభలు ఫిబ్రవరి 5,6 తేదీలలో అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జనార్ధన్‌రెడ్డి గార్డెన్స్‌లో నిర్వ హించటం జరుగుతుందని, ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా 3వేల మంది విద్యార్ధులు హాజరు అవుతారని తెలిపారు. ఈ మహాసభలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీముని ఆనంద్, అనిల్, శ్రీను, రాజశేకర్, అంజిబాబు, రాజు, గోపాల్, రంజిత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# భూములు దక్కేంతవరకు మా పోరాటం ఆగదు

### సిపిఐ ర్రాష్ట సమితి సభ్యులు పంజాల రమేష్

**నెక్కొండ, జనవరి 28, ప్రభాతవార్త**

పేద ప్రజలకు భూములు దక్కేంత వరకు మా పోరాటం ఆగదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యు లు పంజాల రమేష్ అన్నారు. పేద ప్రజలకు భూములు దక్కేంతరకు మా పోరాటం ఆగదని శనివారం నెక్కొండ, చెన్నారావుపేట మండలాల సరిహద్దుల్లోని ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో గుడిసెలు వేసిన గుడిసె వాసులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో రేవూరి ప్రకాష్‌రెడ్డి శాసన సభ్యుడిగా అసైన్మెంట్ కమిటీ తీర్మానం చేసి, ఈ భూమిపై గుడిసెలు వేసిన పేదలకు భూమి పంచాలని తీర్మానం చేసిన సంబ ంధిత అధికారులు భూ అక్రమ దారులకు సహకరిస్తూ ఇన్ని సంవత్సరాలు కాలయాపన చేశారని ఆయన ఆరోపించారు. సంబంధిత అధికారులు గుడిసెవాసులకు బెది రించడం సరైనది కాదని ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిని వదిలేసి ఆక్రమణదారుల నుండి భూములను వెలికితీస్తున్న కమ్యూ నిస్టులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని ఆయన



అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించిన ఘనత కమ్యూనిస్టులదేనని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సిపిఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, భవన నిర్మాణ కార్మిక జిల్లా కార్యదర్శి గోవర్దన చారి, మేరుగు మల్లయ్య, మనుబోతుల ఉప్పలయ్య, కనుకుల సరిత, ఎస్కే రఫియా, బేతం ఉమా, సింగం వెంకటలక్ష్మి, చెరుకు వెంకన్న, మెండే ఉమా తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ గ్రామపంచాయతీ ఈఓపై ఆరోపణలు చేసిన వార్డు సభ్యులు

**- అలాంటిదేమీ లేదు అంతా ఆన్లైన్‌లోనే జరుగుతుందన్న ఈఓ**

**- నా దృష్టికి రాలేదన్న సర్పంచ్**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ గాండ్ల సుమతి ఆధ్వర్యంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో నూతన నిర్మాణాల పర్మీషన్ల విషయంలో అర్జీదారుల వద్ద ఈఓ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని డబ్బులు ఇవ్వకపోతే ఏదో ఓ మెలిక పెట్టి గ్రామపంచాయతీ పర్మిషన్ ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అతని చర్యల వల్ల ప్రజల్లో పాలకవర్గానికి చెడ్డపేరు వస్తుందని వార్డు మెంబర్లు పల్లె సత్యం, సతీష్ ఈఓపై ఆరోపణలు చేశారు. ఈ మధ్య కాలంలోనే ఓ నిర్మాణానికి పర్మిషన్ ఇవ్వడానికి డబ్బులు తీసుకున్నది వాస్తవం కాదా అని ఈఓను వార్డు మెంబర్ పల్లె సత్యం సమావేశంలో నిలదీశారు. ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా మా బాధ్యతతో పట్టణంలో నూతన అక్రమ కట్టడాలను మీ దృష్టికి తీసుకువస్తే ఈఓగా మీ విధుల్లో భాగంగా ఆ నిర్మాణాన్ని పరిశీలించి నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవాలి కానీ ఆ అక్రమ కట్టడ నిర్మాణదారుడికి పలానా ప్రజాప్రతినిధి చెప్తేనే మేము చర్యలు తీసుకోవడానికి వచ్చామని మీరు చెప్పడానికి గల కారణమేంటని ప్రశ్నించారు.

**పర్మిషన్ ప్రాసెస్ ఆన్లైన్లోనే జరుగుతుంది అక్రమాలకు తావు లేదు : ఈవో రాజు**

పై ఆరోపణలపై స్పందించిన ఈఓ ఆర్జీదారులు మీసేవలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటారని నగదు లావాదేవీలు నేరుగా జరిగే అవకాశమే ఉండదని అసత్య ఆరోపణలు చేయవద్దని వార్డు సభ్యులు చేసిన ఆరోపణల్లో నిజం లేదని కక్ష్యపూరితంగా ఎవరో కావాలనే నాపై ఆరోపణలు చేపిస్తున్నారని సభాముఖంగా సభ్యులకు తెలిపారు. పై అన్ని విషయాలపై స్పందించిన సర్పంచ్ ఇలాంటి మీరు ఆరోపిస్తున్నట్లుగా గ్రామపంచాయతీ పర్మిషన్ల కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే విషయం నా దృష్టికి రాలేదని సమావేశంలో తెలిపారు. కాగా ఉన్నతాధికారులు స్పందించి ఇటి ఆరోపణలపై విచారణ జరుపాల్సి ఒదిగా కోరుకుంటున్నారు.

# ఈ నెల 30వ తేదీన సర్పంచ్ తండాలో పౌరహక్కుల దినోత్సవం

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండలం సర్పంచ్ తండాలో ఈ నెల 30వ తేదీన పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కోఆప్షన్ సభ్యులు, మానాల ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోని అధికారులు




**భూపాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా సంబందిత రెవిన్యూ శాఖ అధికారులు పట్టించుకోవటం లేదని ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్ ఆరోపించారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాస్కర్‌గడ్డ సర్వే నెంబర్ 363బై1లోని ప్రభుత్వ భూమిలో గత కొంత కాలంగా కొంత మంది ఇండ్లు నిర్మించుకుంటున్నప్పటికి మున్సిపల్, రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని, 15 రోజుల నుండి అడ్డుకోవాలని అధికారులకు వినతి పత్రాలను అందజేసినప్పటికి పట్టించుకోవటం లేదని అన్నారు. ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సి ఉండగా అందుకు విరుద్దంగా కొంత మంది కబ్జా చేసి ఇండ్లు నిర్మించుకుంటుండగా ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదని అన్నారు. తక్షణమే తగు చర్యలు తీసుకోని పక్షంలో రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాలను ముట్టడి చేస్తామని కర్ణాకర్ ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు మట్టెవాడ సురేష్, అనూప్, సతీష్, అఖిల్, కార్తీక్, రిజ్వాన్, వినోద్, అజయ్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ వైఖరి పట్ల పోలీసులకు పిర్యాదు

**భూపాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త**

బైక్‌పై వెళుతున్న ఒకరిని అకారణంగా భూపాలపల్లి ఎస్ఐ అడ్డుకొని కొట్టారనే కారణంతో భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంకు చెందిన కూనారపు బిక్షపతి శుక్రవారం సాయంత్రం బైక్‌పై వెళుతున్న క్రమంలో స్థానిక ఎస్ఐ రామక్రిష్ణ అతని వాహనంను అడ్డుకొని రాంగ్ రూట్‌లో వస్తున్నావంటూ లాఠీతో కొట్టడం జరిగిందని ఆరోపిస్తూ భాదితుడు స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ క్రమంలో బిక్షపతిని లాఠీతో కొడుతున్న క్రమంలో అటువైపు వెళుతున్న మాజీ కలెక్టర్ ఆకునూరి మురళి ఈ సంఘటన చూసి ఆగారు. ఈ విషయంలో జోక్యం చేసుకోని బైక్‌పై వెళుతున్న బిక్షపతి అనే వ్యక్తిని అకారణంగా లాఠీతో కొట్టడం సరికాదని ప్రశ్నించారు. అంతటితో ఆగకుండా భాదితున్ని పోలీస్‌స్టేషన్‌కు తీసుకుపోయి డీఎస్పీ రాములు, సీఐ రాజిరెడ్డికి పిర్యాదు చేశారు. లాఠీతో కొట్టిన ఎస్ఐ కేసు నమోదు చేయాలని అధికారులను మాజీ కలెక్టర్ కోరారు. ఈ తతంగం శనివారం భూపాలపల్లి పట్టణంలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## టౌన్ యూత్ అద్యక్షులుగా ఉప్పుల తిరుపతి

**భూపాలపల్లిరూరల్, జనవరి 28, ప్రభాతవార్త**



వైఎస్సార్ టీపీ భూపాలపల్లి టౌన్ అద్యక్షులుగా ఉప్పుల తిరుపతిని నియమించటం జరిగిందని జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ వెల్లడించారు. వైఎస్సార్ టీపీ అద్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు భూపాలపల్లి పటణంకు చెందిన తిరుపతి గతంలో ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేయగా వైఎస్సార్ టీపీ పట్టణ యూత్ అద్యక్షులుడా నియమించటం జరిగిందని అన్నారు.

# విద్యుత్ ఏసిడి చార్జీలను వెంటనే రద్దు చేయాలి

కురవి, జనవరి 28, ప్రభాతవార్త: అదనపు వినియోగపు డిపాజిట్ పేరుతో వినియోగదారులపై భారీగా విద్యుత్ బిల్లులకు భారం మోపే దగా విధానానికి వెంటనే స్వస్తి చెప్పాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మండల సమితి ఆధ్వర్యంలో ఈఆర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన కనెక్షన్ తీసుకున్న నేపథ్యంలో వసూలు



చేసే సెక్యూరిటీ డిపాజిట్లు కాకుండా ప్రతి సంవత్సరం సర్వీస్‌పై తగినంత డిపాజిట్ ఉండాలని కొత్త నిబంధనతో ట్రాన్స్‌కో ఏసిడి ఛార్జీల పేరుతో వినియోగదారుల నుండి భారీ ఎత్తున బిల్లులు వసూలు చేసుకోవడం ప్రజలను దొడ్డిదారిన మోసం చేస్తున్నారన్నారు. తక్షణమే ఏసిడి ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కర్ణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, తురక రమేష్, బుర్ర సమ్మయ్య, వెంకన్న, సారయ్య, ఉప్పలయ్య, మధుసూధన్ రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న దళిత బంధు పథకం నిధులను తక్షణమే విడుదల చేసి రాజకీయాలకతీతంగా అర్హులైన అందరికీ అధికారుల ద్వారా మంజూరు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ప్రభుత్వం దళిత బంధుకు నిధుల మంజూరు చేయగా ప్రతి నియోజక వర్గానికి 1500 లబ్దిదారులను ఎంపిక చేస్తామని చెప్పి కొంతమందికే మొదటి విడుతలో ఇవ్వడం జరిగిందని, అది కూడా ఎమ్మెల్యేల ద్వారా తనకనుకూలంగా ఉన్న వ్యక్తులకే మంజూరు చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నేరుగా గ్రామ సభల ద్వారా అధికారులతో అమలుచేయించాలని డిమాండు చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో చీపురి యాకయ్య, మందుల




మహేందర్, చింత ఎల్లయ్య, శేషం భిక్షం, ఫణీందర్, సురేష్, గణేష్, మంగ్యా నాయక్, ఖాదర్ బాబా, ఇమ్రాన్, వెంకటాద్రి, వెంకటేశ్వర్లు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల శారద ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, సర్టిఫికెట్లు పంపిణీ

కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: కామేపల్లి మండల కేంద్రంలో మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు ఉప్పల శారద సహకారంతో గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ భూక్యా శ్రీను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టుమిషన్ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు శనివారం సర్టిఫికెట్లు, చీరలను పంపిణీ చేశారు. అనంతరం శారద మాట్లాడుతూ అందుబాటులో నెలకొల్పిన ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు నైపుణ్యాన్ని పెంపొందించుకుని రాణించుటకు శిక్షణ కేంద్రం ఎంతగానో



దోహదపడుతుందన్నారు. మహిళలను ప్రోత్సహించుటకు ప్రోత్సహకాలను కూడా అందజేస్తున్నందున వినియోగించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో స్వయం సమృద్ధిని సాధించాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ కామా భవాని, ఉష, కోటేశ్వరరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికునితో పని చేయిస్తున్న ఇటుక బట్టి యజమానిపై కేసు నమోదు

కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: బాల కార్మికునితో పని చేయిస్తున్న ఇటుక బట్టి యజమానిపై పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డు సమీపంలో శనివారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు హెడ్ కానిస్టేబుల్ జె.రవి కథనం మేరకు ఇలా ఉన్నాయి....ఇటుక బట్టి యజమాని బాల కార్మికునితో పనులు చేస్తుండటంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా ఖమ్మం రూరల్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చల్ల వెంగమ్మ, టీం సభ్యులతో విచ్చేసి గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా బాల కార్మికునితో ఇటుక బట్టిలో పనులు చేయిస్తున్న చల్లా కృష్ణపై చర్యలు తీసుకోవాలని లేబర్ ఆఫీసర్ వెంగమ్మ, స్మైల్ టీం సభ్యులు ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రావుఫ్, సిబ్బంది ఆదినారాయణ, సుమలత కోరారు. లేబర్ ఆఫీసర్ ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో ఇటుక బట్టి యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రవి తెలిపారు.

# భద్రకాళి అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ భద్రకాళి అమ్మవారిని సతీసమేతంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దంపతులు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులకు పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు స్వాగతించారు. జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఎల్లప్పుడు వారికి అండగా ఉంటూ నిరంతరం ప్రజాసేవకు నా జీవితాన్ని అంకితం



చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెంట యువజన నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి, కార్పొతుల సుమన్, బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

# ఆసరా ఫెన్షన్లకు ధరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: గతంలో భర్త ఆసరా ఫెన్షన్ తీసుకుంటూ మరణిస్తే వారి భార్యకు ఆసరాగా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం మేరకు ఆసరా ఫెన్షన్ కోసం మరణ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌పుస్తకం జిరాక్సులతో మున్సిపల్ కార్యాలయం వద్దకు వచ్చి ధరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం: శంకర్ నాయక్



మహబూబాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: అనేక సంవత్సరాలుగా ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో డా॥ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో 10 కంపెనీలచే జాబ్‌మేళా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ ప్రాంతంలో అధిక శాతం గిరిజనులు ఉన్నారని వారికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతోనే జాబ్‌మేళా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఎండి ఫరీద్, నాయకులు మార్నేని వెంకన్న, యాళ్ల మురళీధర్ రెడ్డి, రాజు, కర్నూరపు గోపి, రాజ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్, వివిధ కంపెనీల ప్రతినిధులు, యువతీయువకులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటుచేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 28, ప్రభాతవార్త: ప్రభుత్వం జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటుచేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాష్ అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారని విద్యార్థుల భవిష్యత్తు కోసం పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించి అందు వృత్తివిద్యా కోర్సులను ఏర్పాటుచేయాలన్నారు. గిరిజన విద్యార్థుల దూరభారం వలన సాంకేతిక విద్యకు అందని ద్రాక్షలాగా అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్, సింహాద్రి, ఉపేందర్, నితిన్, వినోద్, ప్రవీణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## 31న విద్యుత్ సమస్యలపై నిరసన

మహబూబాబాద్ రూరల్, జనవరి 28, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కోసమని విద్యుత్ మండలి చేస్తున్న బలవంతపు నగదు వసూళ్లపై ఈ నెల 31న విద్యుత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టటం జరుగుతుందని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రభుత్వం ఒకవైపు రైతాంగానికి చిన్నతరహా కుటీర పరిశ్రమలకు కరెంటు కోతలు భారీగా విధిస్తుందని 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు కరెంటు కోతలు ఏమిటని ప్రశ్నించారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు.

## నిత్య సేవా రథానికి ప్రత్యేక పూజలు

కురవి, జనవరి 28, ప్రభాతవార్త: శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి అనునిత్యం సేవారథానికి రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. గోలి అశోక్, సునీత దంపతుల



కుమారుడైన గోలి అఖిల్ జ్ఞాపకార్థం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి రథాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బదావత్ రాామునాయక్, ఆలయ ధర్మకర్తలు చిత్తనూరి మల్లయ్య, మేక నాగిరెడ్డి, ఆలయ అధికారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడు మృతి

నెల్లికుదురు, జనవరి 28,ప్రభాతవార్త



మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన యువకుడు తనకు పెండ్లి కావడం లేదని మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన యాసం యాదగిరి కుటుంబ సభ్యులు ఈ నెల 27న ఉదయం వ్యవసాయం నిమిత్తం వ్యవసాయ పనులకు వెళ్ళి, సాయిత్రం ఇంటికి తిరిగివచ్చే వరకు తన చిన్న కుమారుడు యాసం ఉదయ్‌కుమార్ (30) ఇంటి తలుపులను పెట్టుకుని ఇంటిలోని దూలానికి ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపారు.మృతుని తండ్రి యాదగిరి తన కుమారుడు పెండ్లి కాలేదని మనస్థానం చెంది మృతిచెందినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## బిటి రోడ్డు రెన్యువల్ పనులు మంజూరి

నెల్లికుదురు, జనవరి 28,ప్రభాతవార్త

అభివృద్ధి ప్రధాత స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అశీస్సులతో మండలంలోని వివిద గ్రామాలను కలుపుతూ పిఅర్ బిటిరోడ్డు రెన్యువల్ పనులకు మంజూరి లబించినట్లు బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ....1) నెల్లికుదురు నుండి బ్రాహ్మణకొత్తపెల్లి వరకు రూ.1.45కోట్లతో పిఅర్ బిటిరోడ్డు రెన్యువల్ 2) పిడబ్లుడి రోడ్డు పార్వతమ్మగూడెం వరకు రూ. 0.85లక్షలతో పిఅర్ బిటిరోడ్డు రెన్యువల్ 3) ఇనుగుర్తి నుండి చిన్నముప్పారం వరకు రూ.2.8కోట్లతో పిఅర్ బిటిరోడ్డు రెన్యువల్ పనులు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

నడిగూడెం, జనవరి 28 ప్రభాతవార్త



స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అట్టూరి సత్యనారాయణరెడ్డి లక్ష రూపాయలు శనివారం విరాళంగా అందజేశారు. ఆయన భార్య సావిత్రమ్మ జ్ఞాపకార్థం భోజనశాల నిర్మాణానికి విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తుండడంతో భోజనశాల నిర్మాణానికి ఉపయోగ పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, పసుపులేటి భిక్షం, మహేష్, ఉపేందర్, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలం

నడిగూడెం, జనవరి 28 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తుందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. ఏప్రిల్ 5న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయా లని కోరారు. ఈ మేరకు నడిగూడెంలో శనివారం ప్రచారం చేపట్టారు. 40 రకాల లేబర్ కోడ్‌లను నాలుగు కోడ్‌లుగా కుదించిన కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు నిరసనగా ధర్నా చేపడుతున్నట్లు పేరొ ్కన్నారు. మండలంలో ప్రచారం నిర్వహించి కార్మికులను చైతన్యపరిచారు. కేంద్ర ప్రభుత్వం అవ లంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులు సంక్షోభంలో కూరుకు పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల కృష్ణయ్య, పెంటుసాహెబ్, మహబూబీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలి

### -ఎమ్మెల్యే రెడ్యానాయక్

### అంగన్‌వాడీ సూఫర్‌వైజర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

నెల్లికుదురు, జనవరి 28,ప్రభాతవార్త



ఉద్యోగులు తమతమ విదులను బాధ్యతగా గుర్తించి లక్ష్యంతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి టేకుల సుశీల అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వివిద శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆరోగ్యశాఖ, అంగన్‌వాడీ సూఫర్‌వైజర్లు అందచేసిన సమాచారం సక్రమంగా లేకపోవడంతో ఎమ్మెల్యే అంగన్‌వాడీ సూఫర్‌వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఇప్పటికైనా పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మెర్గు శంకర్ మాట్లాడుతూ....ఇసుక కొరకు ముంగిమడుగు చెక్‌డ్యాం గేట్లు ఎత్తివేసి నీరు కిందికి వదులుతున్నారని, కొమ్ములవంచ ఆనకట్టు గేట్లను మరమత్తు చేసి, వృధాగా పోతున్న నీరును ఆపేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే రబీ సీజన్లో పంటలు ఎండిపోయ్యే ప్రమాధం ఉందని, చెక్‌డ్యాం గేట్లను వెంటనే మరమత్తు చేయాలని, చెక్‌డ్యాం వద్ద నిఘా ఉంచాలని నీటి పారుదల అధికారి రాజ్‌కుమార్, తహశీల్దార్ వివేక్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పింకేష్‌కుమార్, ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, పిఏసిఎస్ చైర్మెన్ సంపెట రాము, అర్ఎస్ఎస్ మండల కోఆర్డీనేటర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్,ఎంపిటీసి ఫోరంల మండల అధ్యక్షులు మేరుగు శంకర్, గుగులోతు రవి, వివిద శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీకి ఆధార్ లింక్ తప్పనిసరి

### -జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య

దంతాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



జాతీయ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసే కూలీలకు నగదు రావాలంటే ఆధార్ లింక్ తప్పనిసరి అని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకం మండల కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కూలీకి సంబంధించిన ఆధార్ కార్డును ఉపాధీ హామీ పనులకు ఆన్‌లైన్‌లో నమోదుచేసుకోవాలని, ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులలో జాప్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. ఆయన వెంట ఏపివో రామకృష్ణ, సిసిలు ప్రవీణ్, ఉపేందర్, వెంకన్న, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 26 మందికి జరిమానా, శిక్ష

నిడమనూరు, జనవరి 28 ప్రభాతవార్త

నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు పరిధిలోని విజయపురి, త్రిపు రారం, తిరుమలగిరి, పెద్దవూర, నిడమనూరు, హాలియా మండలాల్లోని 26 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులకు జూనియర్ సివిల్ జడ్జి జరిమానాలతో పాటు జైలు శిక్ష విధించారు. విజయపురిలో 16, త్రిపురారంలో 4, తిరుమలగిరి 1, పెద్దవూరలో 2, నిడమనూరులో 2, హాలియా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో 1 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా శనివారం వారిని న్యాయస్థానంలో హాజరుపర్చగా ఈ శిక్షలు విధించారు.




## జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు

నెల్లికుదురు, జనవరి 28, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల (జిపి) సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి,సుధాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు జిపి కార్మికుల ఆధ్వర్యంలో ఎంపిడిఓ శేషాద్రికి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గ్రామ పంచాయతీ కార్మికులకు పనిభారం పెంచిన జీతాలను మాత్రం ఇవ్వటంలో ప్రభుత్వం విఫలం చెందుతుందన్నారు. గత ఐదు నెలలుగా సిబ్బందికి జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు వీదినపడే పరిస్దితి నెలకొందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జిఓ ప్రకారం ప్రతి నెల 1వ తారీఖునుండి 5వ తారీఖులోపు చెల్లించాలన్నారు. జిపి కార్మికులకు ప్రతి ఆదివారం సెలవుతోపాటు సంవత్సరానికి రెండు జతల బట్టలను ఇవ్వాలన్నారు. అనంతరం కమిటీని వేశారు. కమిటీ కన్వీనర్‌గా బొల్లం ఎల్లయ్య, కోకన్వీనర్‌గా వేల్పురు నరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల తిలక్, ముంజంపెల్లి యాకన్న, మయ్య రాంబాబు, ఎచ్ వెంకటమ్మ, అంకం నిర్మల, జంగ శ్రీను, ఎచ్ మల్లయ్య, బిట్ల వెంకన్న, వెల్తురు కృష్ణ, కొండ సైదులు, జంగిలి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుణికి రూ.50వేలతో చేయూత

నెల్లికుదురు, జనవరి 28, ప్రభాతవార్త



మండల కేంద్రానికి దొనికెన రమేష్ దంపతుల కూమార్తె దొనికెన జిహ్నవి షూటింగ్‌బాల్ గెమ్‌లో ఇంటర్నేషనల్‌కు ఎంపికైయ్యింది. నిరుపేద కుటుంబానికి చెందిన దొనికెన జిహ్నవి ఇంటర్నేషనల్ షూటింగ్‌బాల్ గెమ్‌లో పాల్గొనడానికి వెళ్ళస్థితిలో లేక ఇబ్బందులు పడ్తుండటంతో విషయం తెలుసుకున్న స్మైలీ హెల్పింగ్ హాండ్సు పౌండేషన్ పౌండర్ కొరుకొప్పుల మహేష్ జిహ్నవిని శాలువతో సన్మానించి ఆర్థికంగా ఆదుకొవడానికి ముందుకొచ్చి రూ.50వేలను మహేష్ తండ్రి కొరుకొప్పుల రామానుజం, స్దానిక ఎస్సై పత్తిపాక జితేందర్,స్ధానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి చేతుల మీదుగా స్దానిక విశ్రాంతి భవనంలో శనివారం అందచేసి అర్ధికంగా ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,పరుపాటి వెంకట్‌రెడ్డి, రామచంద్రు, గండి వెంకన్న, క్రాంతి,ఎడ్ల మహేష్, పెరుమాండ్ల జగన్, ఇమ్రాన్ ఖాన్,సూదగాని రమేష్, దేశగాని రమేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

కోదాడ రూరల్, జనవరి 28 ప్రభాతవార్త

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు మొదటి సంవత్సరం విద్యార్థినిలకు ఘనంగా స్వాగ తోత్సవ వేడుకలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్య నారాయణ తెలిపారు. ఈ స్వాగతోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొని విద్యార్థినిలనుద్దేశించి సీనియర్ విద్యార్థినిలు జూనియర్ విద్యార్థినిలకు ఆదర్శంగా, స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. మొదటి సంవత్సరం నుండే భవిష్యత్ లక్ష్యాలను ఏర్పర్చుకుని పట్టుదలతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు ఎన్. రమేష్, నరేష్‌రెడ్డి, ఎజాజ్, స్రవంతి, జనార్ధన్, అధ్యాపకులు గుగులోతు నాగేశ్వరరావు, వెంకటరమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.




# గీతా జ్ఞానం ద్వారా ఆత్మ జ్ఞానం

**గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త**

భగవద్గీత వంటి ఆధ్యాత్మిక గ్రంథముల సారంతో పొందిన జ్ఞానం ద్వారా మానవుడికి ఆత్మజ్ఞానం సిద్ధిస్తుందని త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక, ప్రబోధ సేవాసమితి వరంగల్ కమిటి అధ్యక్షుడు ఓంప్రకాశ్ అన్నారు. రథ సప్తమి పర్వదినం సందర్భంగా ఈ సంస్థ ఆధ్వర్యంలో శనివారం గూడూరు మండల కేంద్రంలో హిందూ ధర్మ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి త్రైత సిద్ధాంత భగవద్గీతతో పాటు అనుబంధ గ్రంథాలను వారికి పరిచయం చేసి వాటిని చదివి ప్రజలందరూ జ్ఞానులు కావాలని కోరారు. నేటి నాగరిక కాలంలో యాంత్రిక జీవనాన్ని గుడుపుతున్న మానవుడు తనను సృష్టించిన దేవుడిని కూడా పట్టించుకునే పరిస్థితిలో లేడన్నారు. దేవుడిని పూజించడమే కాకుండా ఆయన అందించిన గీతా జ్ఞానం ద్వారా కర్మ విధానం తెలుసుకొని యోగం ఆచరించి మోక్షం పొందాలని, జనన మరణ చక్రం నుండి బయట పడాలని ఆయన ఉద్భోదించారు. ఈ హిందూ ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయ ప్రచార కార్యక్రమంలో సంస్థ సభ్యులు నిర్మల, విక్రమ, ఆచారి, శశిరేఖ, రోహిణి,



# తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించిన అధికారులు



**గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం గిరిజన గ్రామాన్ని అధికారుల బృందం శనివారం మరోమారు సందర్శించింది. అటవీ ప్రాంతంలో ఎలాంటి కనీస సౌకర్యాలు లేకుండా ఉన్న ఈ గ్రామాన్ని మైదాన ప్రాంతానికి తరలించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం గత కొన్ని మాసాలుగా చేస్తున్న ప్రయత్నంలో భాగంగా అధికారుల బృందం మరోమారు గ్రామ వాసులతో సమావేశమై వారిని ఒపిపించే ప్రయత్నం చేసారు. అధికారుల ప్రతిపాదనలను మొదటి నుండి వ్యతిరేకిస్తున్న గ్రామస్తులకు ఎలాగైనా నచ్చచెప్పి వారిని అక్కడి నుండి వేరే ప్రాంతానికి తరలించాలని దశల వారీగా వారితో మాట్లాడుతున్నారు. తిమ్మాపురం వాసులను సురక్షిత ప్రాంతానికి తరలించే లక్ష్యంతోనే తమ ప్రయత్నం కొనసాగిస్తున్నామని, అధికారయంత్రాంగం తీసుకుంటున్న నిర్ణయానికి మద్దతు తెలుపుతూ సహకరించాలని శనివారం ఆ గ్రామానికి వెళ్లిన అధికారుల బృందం గ్రామస్తులను కోరింది. గ్రామాన్ని సందర్శించిన వారిలో మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య, గూడూరు ఎఫ్‌డిఓ చంద్రశేఖర్, తహసిల్దార్ అశోక్ కుమార్, ఎస్ఐ దిలీప్ ఉన్నారు.

# మహిళలకు కరవైన రక్షణ

**కేసముద్రం, జనవరి 28, ప్రభాతవార్త**

రాష్ట్రంలో మహిళల రక్షణ ప్రశ్నార్థకంగా మారుతున్నదని, మహిళలను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రజా ప్రతినిధులపై సిఎం కెసిఆర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను వ్యతిరేకిస్తూ ఆ సంస్థ ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల పట్ల కొందరు ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంటున్నదన్నారు. రాష్ట్ర గవర్నర్ తమిళసై పై ఇటీవల ఎమ్మెల్సీ పాడి కౌషిక్‌రెడ్డి చేసిన వివాదస్పద వ్యాఖ్యలు స్త్రీ ఆత్మ గౌరవాన్ని, వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న వరస ఘటనలపై సిఎం స్పందించి భాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్సీ కౌషిక్‌రెడ్డిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కొనకటి మహేందర్‌రెడ్డి, పోతుల రవి, పానుగంటి సుధాకర్, సోమరపు సందీప్, బొంపెల్లి రాకేష్, శ్రీను, చందు పాల్గొన్నారు.




## 317 జిఓను ఉపసంహరించుకోవాలి

**గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతాలలోని ఆదివాసీల హక్కులను హరించే విధంగా ఉన్న 317 జిఓను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ డిమాండ్ చేసారు. గూడూరులో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ జిఓను రాష్ట్ర గవర్నర్ ఆమోదించడం కూడా విడ్డూరంగా ఉందన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కొరకు రూపొందించిన చట్టాలను ప్రభుత్వాలు అమలు పరచే విధంగా చూడాల్సిన రాజ్యాంగ శక్తులు ఆ హక్కులను హరించే విధంగా పాలకులు తెస్తున్న జిఓలను ఆమోదించడం బాధాకరమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలను స్థానిక ఆదివాసీ విద్యావంతులతో భర్తీ చేసే విధంగా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో షెడ్యూల్డు ఏరియాకు ప్రత్యేక రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. ఇందుకు రాష్ట్ర గవర్నర్ తన విచక్షణాధికారాలను ప్రయోగించాలని అన్నారు. లేని తీరుకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో దశల వారీ పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య, పూనెం యాకయ్య, కొట్టెవ వజ్జయ్య, మల్లిఖార్జున్, సంతోష్, శ్రీను పాల్గొన్నారు.

## ఫ్యాన్లు బహుకరించిన వద్దిరాజు సోదరులు

**కేసముద్రం, జనవరి 28, ప్రభాతవార్త**



కేసముద్రం కస్తూర్బా గురుకుల కళాశాలకు గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దేవేందర్, వెంకన్న సోదరుల ఆధ్వర్యంలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు బహుకరించారు. ఇటీవలే కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయం కళాశాలగా అప్‌గ్రేడ్ చెందిన నేపథ్యంలో వారు ఈ సహకారం అందజేసారు. వారి తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ, వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం 20 సీలింగ్ ఫ్యాన్లు, 12 ట్యూబ్ లైట్లు విరాళంగా అందజేసారు. ఈ సందర్భంగా వద్దిరాజు సోదరులకు కస్తూర్బా కళాశాల ప్రత్యేకాధికారి నీలిమతో పాటు అధ్యాపక సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## కేసముద్రంలో అయ్యప్ప నగర సంకీర్తన



**కేసముద్రం, జనవరి 28, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీధర్మశాస్త అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా శనివారం పట్టణంలో అయ్యప్ప భక్తులు నగర సంకీర్తన నిర్వహించారు. వార్షికోత్సవాలను పురస్కరించుకొని మూడు రోజులుగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా శనివారం నాటి నగర సంకీర్తన కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పాల్గొని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప ఆశీసులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుపై పరిశీలన

**గంగారం, జనవరి 28, ప్రభాతవార్త**



గిరి వికాస్ పథకం కింద మండలంలోని బావురుగొండ గ్రామానికి ఐటిడిఎ ద్వారా మంజూరైన బోర్ బావులకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు గురించి విద్యుత్ ఉన్నతాధికారులు శనివారం ఆ గ్రామాన్ని సందర్శించారు. ఎస్ఇ జనగం నరేష్, డిఇ పి.విజయ్‌ల ఆధ్వర్యంలో విద్యుత్ అధికారుల బృందం బోర్లు మంజూరైన ప్రాంతాలను పరిశీలించి రైతుల నుండి వివరాలను సేకరించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కెయు ప్రొఫెసర్ డాక్టర్ ఈసం నారాయణను ఎస్ఇతో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు ముడిగ రాంచందర్, ఈసం సమ్మయ్య, సర్పంచ్ ముడిగ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ ఏక సురేందర్, పెసా మొబిలైజర్ మేడ ఎల్లయ్య, వజ్జ సారయ్య, రాజేష్, మహేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతను పెంపొందించుకొని సన్మార్గంలో నడవాలి : మంత్రి హరీష్‌రావు

## కాకతీయుల నాటి పర్వతాల శివాయలం పునర్ ప్రతిష్టాపన - పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు



**పర్వతగిరి, జనవరి 28, ప్రభాతవార్త**

ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకొని సన్మార్గంలో ప్రయణించడం ద్వారా విలువతలో కూడిన జీవితాన్ని జీవించగలడని ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరిలో నిర్వహిస్తున్న చారిత్రాత్మక పర్వతాల శివాలయం ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఆర్థిక వైద్యారోగ్య మంత్రి హరీష్‌రావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గాయత్రి రవి, పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, నన్నపునేని నరేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ గొప్ప కార్యక్రమం కోసం నడుం భిగించిన కల్లెడ రామ్మోహన్‌రావు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అభినందనలు శుభా కాంక్షలు తెలిపారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారు. 850 ఏళ్ల నాటి జీర్ణావస్థలో ఉన్న శివాలయాన్ని పునం ప్రతిష్ట చేయడం గొప్ప విషయం జీర్ణావ్యవస్థలో ఉన్న ఒక్క దేవాలయం పునర్ ప్రతిష్ట చేయడం అంటే, 100 కొత్త దేవాలయాలకు నిర్మించినట్లు సమానం. అంత గొప్ప ప్రతిష్ట. కాకతీయుల నాటి ఈ దేవాలయం పునర్ ప్రతిష్ట చేయడం ఎంతో గొప్ప విషయం. రాష్ట్ర ప్రజలందరికీ ఆ శివుడి ఆశిస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. రామ్మోహన్‌రావు లాంటి వారు ఎంతో మంది ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా స్వచ్ఛందంగా సొంత డబ్బులతో తమ సమయాన్ని వెచ్చించి మనసును బెట్టి ఇంత గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రామ్మోహన్‌రావు ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరిక మేరకు ఈ ప్రాంతం పుణ్యక్షేత్రముగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అందరం కలిసి సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్తాం. ఆనాటి జీర్ణ దేవాలయాలను పునరుద్దరణ కోసం తెలంగాణ ప్రభుత్వ గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. యాదాద్రి, కోటి లింగాల వేములవాడ దేవాలయాలు అభివృద్ధి చేస్తున్నారు. కొంత మంది పెదవులతో మాట్లాడితే, సీఎం కేసిఆర్ హృదయంతో పని చేస్తారు. ఆ శివుడి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి కావాలి. రాష్ట్ర ప్రజలకు, సీఎం కేసిఆర్‌కు శివుడి ఆశీస్సులు ఉండాలని కోరు తున్నామన్నారు.

**మంత్రి ఎర్రమెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ....**

కాకతీయుల కట్టిన శివాలయాలు జిల్లాలో చాలా ఉన్నాయి. సీఎం కేసిఆర్ పూర్వ వైభవం తీసుకువచ్చారన్నారు. రామప్ప, లక్నవరం, వెయ్యి స్థంబాల గుడిని అభివృద్ధి చేశారు. ఇంకా అనేక దేవాలయాలు ఉన్నాయి. వాటిని కూడా అభివృద్ధి చేయాలనీ కోరుతున్నా. ఇందుకు హరీష్‌రావు చొరవ చూపాలని కోరుతున్నారు. 850 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ దేవాలయానికి టూరిజం హబ్‌గా ఈ ప్రాంతం కావాలని కోరుతున్నా.. ఈ ప్రతిష్టాపన కోసం ఎంతో మంది కష్టపడ్డారన్నారు. వేద పండితులు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఇంకెన్నాళ్లు ఎదురు చూడాలో..?

## ఐలపూర్ గ్రామస్తుల కల నెరవేరేనా..!

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

తాతా ముత్తాతల కాలం నుంచి అవే రోడ్లు, స్థానిక గ్రామస్తులు రహదారి ఏర్పాటు కోసం ఎదురుచూపులే! ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన కూడా సరైన రహదారి కోసం ఐలపూర్ ప్రజలు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూపులే, ఈ ఏడాది రోడ్డు ఏర్పాటు చేస్తారు. వచ్చే ఏడాది రోడ్డు వేస్తారు. అనే చందంగా ఈ ప్రజలకు పరిస్థితి ఉందనే చెప్పాలి. పూర్తి వివరాల్లోకి వెళితే ములుగు జిల్లాలోని ఏజెన్సీ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు దూరంలో ఉన్నా ఐలపూర్ గ్రామానికి వెళ్లే రహదారి అంతా



వర్షాకాలంలో బురదమయమే, బురుద రోడ్డుపై ప్రయాణం సాగించాలంటే నరక ప్రాయంగానే ఉందని చెప్పాలి. సుమారు 6 కిలోమీటర్ పోడవున గల రహదారి బురద ఉండటంతో నడవడానికి ఇబ్బందికరంగా, వాహనదారులుతో పాటుగా టూవీలర్ ప్రయాణం చేసేవారు అయితే ప్రమాదాలకు గురయ్యాల ఉందనే చెప్పాలి. ఇంకా వర్షాకాలం వస్తే వీరి బాధలు అన్ని కావు, వాగులు ఉప్పొంగి రెండు చోట్ల జలదిగ్బంధన అయిరాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ ఏడాదిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టింది. మారుమూల పల్లెలను కూడా అభివృద్ధి పథంలో నడిపించేలా సంక్షేమ పథకాలను అందించింది. అలాంటిది ఈ ఐలపూర్ పల్లెకు వెళ్లే రహదారిని అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోకపోవడం విచిత్రంగానే ఉందని చెపాపలి. మారుమూల పల్లెల సైతం చక్కటి రహదారులతో అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుంటే, మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నా ఐలపూర్ రహదారిని ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని చెప్పవచ్చు. రహదారి నుంచి 6 కిలో మీటర్ల రూ. 2కోట్లతో రోడ్డు మంజూరైనా అటవీ శాఖ అనుమతులు రాక ఆగిపోయింది.

**అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం**

**పేసా కార్యదర్శి ఆలం నాగేష్**

మా గ్రామానికి సంబంధించిన రహదారి ఏర్పాటు కోసం అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం శూన్యమని స్థానిక పెసా కార్యదర్శి ఆలం నాగేష్ తెలిపారు. మా పంచాయతీలోని ప్రజలందరూ ఇప్పటికైనా రహదారి ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# సిసి రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభం

**వేలేరు ప్రభాతవార్త జనవరి 28:**

మండల కేంద్రంలోని తోక్య తండా గ్రామంలో జాతీయ ఉపాది హామీ పథకం నిధుల కింద సిసి రోడ్ల నిర్మాణం పనులను గ్రామ పర్పంచ్ మరావత్ అనురాద లింగం శనివారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభి వృద్దే ద్యేయంగా రాష్ట ప్రభత్వు పని చేస్తుందని అది గ్రామాల తండాల అభవృద్ధి సాక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లలిత రమేశ్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పథకాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలపై జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య శనివారం సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలు, జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని రెడ్ చిల్లిసాగు చేస్తున్న రైతులకు ఇబ్బందులు లేకుండా సాగుచేసిన మిర్చిని కొనుగోలు చేయుటకు సెర్ప్, లింప్‌ప్లాంట్, ఒప్పందం మేరకు వాటి ద్వారా మార్కెటింగ్ ఎగుమతులు చేయుటకు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి సహకార సంస్థతో పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని స్వయం సహాయక మహిళల, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాల ద్వారా మూడువేల మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే జరుగుతున్న పది శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ పొందుతున్న స్వయం సహాయక మహిళా బృందాలు శిక్షణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చిన్న పట్టణాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తు పట్టణాల సుందరీకరణ పనులు చేయుటకు ముందు ఉండడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే పట్టణంలోని హైదరాబాద్ రోడ్, హన్మకొండ, సూర్యాపేట, సిద్దిపేట రోడ్డుల విస్తరణ వివిధ అభివృద్ధి పనులు లైటింగ్ చేపట్టామని జనగామ పట్టణ జంక్షన్‌లో ఏర్పాటు చేయబోయే సుందరీకరణ పనులు వేగం పెంచాలని పట్టణంలో గ్రీనరీ పెంపొందించాలని, ఐ లవ్ జనగామ అనే సింబల్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల బదిలీలలో ప్రభుత్వం సూచనల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆన్‌లైన్ పద్ధతి ద్వారా సమాంతరంగా పదోన్నతులు, బదిలీలు చేయుటకు జాబితా ప్రదర్శించామని సీనియార్టి ప్రకారంగా 70శాతం , 30శాతం రేషో ప్రకారం పూర్తిగా పారదర్శకంగా ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు కమిటీని ఏర్పాటు చేసి ఈ ప్రక్రియ చేపడుతామని అన్నారు. మహాశివరాత్రి పర్వదినం నాటికి భక్తుల సౌకర్యార్థం పాలకుర్తి దేవాలయ అభివృద్ధి పనులు కళ్యాణ మండపం, రోడ్ల విస్తరణ, గ్రీనరీ, ప్లాంటేషన్ తదితర పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు పర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, డీపీవో వసంత, డీఏవో వినోద్‌కుమార్, జిల్లా టూరిజం అధికారి గోపాలరావు, డీఈవో రాము, మున్సిపల్ కమిషనర్ రజిత,డీఈ చంద్రమౌళి, ఈఈఆర్ అండ్ బి హుస్సేన్, జిల్లా పరిశ్రమల అధికారి రమేష్, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ కెఆర్.లత, డీఎం మార్కెటింగ్, నాగేశ్వర శర్మ, ఏపీడీ నూరుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గజ్జె పూజ మహోత్సవం

**రఘునాథపల్లి, జనవరి28 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో శ్రీచంద్రకళ నిలయం జనగామ వారి భరత నాట్య గురువు పెరిని సంతోష్ ఆధ్వర్యంలో బాలికలకు సామూహిక గజ్జపూజ నిర్వహించారు. భరతనాట్యం, పెరణి, కూచిపూడి నాట్యప్రవేశంలో భాగంగా శనివారం నాట్య గురువు సంతోష్ గజ్జెపూజ నిర్వహించారు. ఈసందర్భంగా భరతనాట్యం, పెరణి నాట్యం యొక్క విశిష్టతను ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, శ్రతశి రాములు, రాంబాబు, ఆంజనేయులు, శ్రతశి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

